RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 212 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

ఆదివారం 04, డిసెంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

మధ్యప్రదేశ్‌లో కొనసాగుతున్న

## జోడో యాత్ర

- పార్లమెంట్ సమావేశాలకు దూరంగా రాహుల్
- రాహుల్‌తో పాటు దూరం కానున్న జైరామ్, దిగ్విజయ్

న్యూఢిల్లీ,డిసెంబర్3(ప్రజామంటలు): మధ్యప్రదేశ్లో రాహుల్ జోడోయాత్ర కొనసాగుతోంది. యత్ర కొనసాగుతున్నందున, రాహుల్‌గాంధీ సహా పలువురు

మిగతా... 2లో



విద్యార్థిపై ప్రొఫెసర్

## అత్యాచారయత్నం

హెచ్‌సియులో ఉద్రిక్తతలు

- పోలీస్ కేసు నమోదు.. ప్రొఫెసర్ సస్పెన్షన్

హైదరాబాద్, డిసెంబర్3(ప్రజామంటలు): గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో దారుణం జరిగింది. వర్సిటీలో చదువుతున్న థాయ్‌లాండ్‌కు చెందిన విద్యార్థినిపై ప్రొఫెసర్ అత్యాచారానికి యత్నించినట్లు సమాచారం. బాధితురాలు తప్పించు



కుని అక్కడి నుంచి పారిపోయి.. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న యూనివర్సిటీ విద్యార్థులు.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రొఫెసర్ రవిరంజన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అత్యాచార ఆరోపణలు రావడంతో ప్రొఫెసర్ రవి రంజన్‌ను సస్పెండ్ చేశారు. తప్పించుకుని వచ్చిన బాధితురాలు ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం థాయ్‌లాండ్ చెందిన విద్యార్థిని హెచ్‌సియులోని హిందీ డిపార్ట్‌మెంట్‌లో స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ చదువుతోంది. అదే డిపార్ట్‌మెంట్‌లో రవి రంజన్ హిందీ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాడు. గత కొన్ని రోజుల నుంచి సదరు విద్యార్థినిపై రవి రంజన్ కన్నేశాడు. ఆమెపై అత్యాచారం చేస్తుండగా తప్పించుకుంది. తోటి విద్యార్థులకు తెలపడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన విద్యార్థి సంఘాలు,

మిగతా... 2లో

కవితకు నోటీసులు...

# తెలంగాణలో ప్రకంపనలు

- ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు నోటీసులు
- రాజకీయంగా ప్రకంపనలు రేపుతున్న స్కామ్
- తెలంగాణలో హాట్ టాపిక్గా మారిన కవిత వ్యవహారం
- పాపాల చిల్లా బయటపడక తప్పదన్న విజయశాంతి



హైదరాబాద్,డిసెంబర్3(ప్రజామంటలు): ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఢిఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ నోటీసులు ఇచ్చింది. దీంతో తెలంగాణలో రాజకీయాలు వేడెక్కాయి. ఎప్పుడు ఏం జరుగగుతందో అన్న చర్చ మొదలయ్యింది. 160 సీఆర్పీసీ కింద విచారణకు సహకరించాలని అందులో పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం సీబీఐ డీఎస్పీ అలోక్ కుమార్ షహీ కవితకు నోటీసులు జారీ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి మనీశ్ సిసోడియాతో పాటు మరో 14 మందిపై ఐపీసీ సెక్షన్ 477ఏ కేసు నమోదైందని సీబీఐ వెల్లడించింది. ఈ కేసు దర్యాప్తులో కవితకు సంబంధించి పలు అంశాలు వెలుగు లోకి వచ్చాయని తెలిపింది. తదుపరి దర్యాప్తులో సాక్ష్యాధారాలపై విచారణ అవసరంగా భావిస్తున్నట్లు స్పష్టం చేసింది. అందువల్ల ఈ నెల 6వ తేదీన ఉదయం 11 గంటలకు ఢిల్లీ, హైదరాబాద్‌లో ఎక్కడైనా విచారణకు హాజరుకావచ్చని అందులో పేర్కొంది. సీబీఐ నోటీసులు ఇవ్వడంపై కవిత స్పందించారు. తనకు నోటీసులు అందినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో తన నివాసంలోనే 6న ఉదయం 11 గంటలకు విచారణకు హాజరవుతానని సమాధానం ఇచ్చినట్లు ఆమె ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ నోటీసులతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఎప్పుడు ఏం జరుగుతందో అన్న చర్చ సాగుతోంది ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో

మిగతా... 2లో



ఎక్కడున్నా...

## తాను భారతీయుడినే

- పద్మభూషణ్ పురస్కారం అందుకున్న పిచాయ్

వాషింగ్టన్,డిసెంబర్3(ప్రజామంటలు): భారత్ తనలో భాగమని, ఎక్కడికి వెళ్లినా ఆ వారసత్వాన్ని తనతో పాటు తీసుకువెళతానని గూగుల్, ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వం అందించిన అత్యంత ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం పిచాయ్ శుక్రవారం అందుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి తరంజిత్ సింగ్ సంధు చేతుల మీదుగా శాన్‌ఫ్రాన్సిస్కోలో పిచాయ్ ఈ అవార్డును స్వీకరించారు. వాణిజ్యం, పరిశ్రమల విభాగంలో ఈ పురస్కారం అందుకున్నారు. మధురైలో జన్మించిన పిచాయ్ ఈ ఏడాది ప్రారంభంలో 17 మంది అవార్డు గ్రహీతలలో ఒకరిగా ఎంపికయ్యారు. ఈ అపారమైన గౌరవం కల్పించిన భారత ప్రభుత్వానికి, ప్రజలకు కఅతజ్ఞతలు తెలియజేస్తున్నానని పిచాయ్ పేర్కొన్నారు. తనను తీర్చిదిద్దిన దేశం నుండి ఈ గౌరవం పొందడం గర్వంగా భావిస్తున్నానని అన్నారు. భారత్ తనలో భాగమని, తాను ఎక్కడికి వెళ్లినా ఆ వారసత్వాన్ని వెంట తీసుకువెళతానని అన్నారు. సాంకేతిక రంగంలో మార్పు కోసం అపరిమితమైన అవకాశాలను ప్రవేశపెట్టారని తరంజిత్ సంధు తెలిపారు. భారత్‌లోని డిజిటల్ విప్లవాన్ని గూగుల్ విని యోగించుకోవాలని సంధు పేర్కొన్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన ఈ కార్యక్రమంలో పిచారు కుటుంబసభ్యులతో పాటు భారత కాన్సుల్ జనరల్ టి.వి. నాగేంద్ర ప్రసాద్ ఉన్నారు.



రైతుల సమస్యల పరిష్కారం కోసమే

## కాంగ్రెస్ పోరాటం

- కవితకు స్పెషల్ ట్రీట్‌మెంట్‌లో ఆంతర్యం
- టిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి
- మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
- రైతు రుణమాఫీ తక్షణం చేయాలని డిమాండ్

జగిత్యాల,డిసెంబర్3(ప్రజామంటలు): టిఆర్ఎస్ నేత, కెసిఆర్ తనయ కవితకు సీబీఐ నోటీసులు అందడంపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఘాటుగగా స్పందించారు. సోనియా, రాహుల్ గాంధీని సిబిఐ ఆఫీస్‌కి పిలిచి విచారించిన అధికారులు... ఎమ్మెల్సీ కవిత విషయంలో ఎందుకలా వ్యవహరించడం లేదని నిలదీశారు. బీజేపీ, టీఆర్ఎస్ రెండు ఒకటేనని తేలిపోయిందని చెప్పారు.. ఎమ్మెల్సీ రమణను కార్యాలయానికి పిలిచి విచారించిన అధికారులు.. ఎమ్మెల్సీ కవిత తన ఇంటికి వచ్చి వివరణ తీసుకోమని చెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రమణ, కవిత ఇద్దరూ ఒకే పార్టీ అయినప్పుడు విచారణలో వ్యత్యాసం ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతరులకు ఒక న్యాయం, ముఖ్యమంత్రి కూతురుకి ఇంకో న్యాయమా అని ప్రశ్నించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసమే కాంగ్రెస్ పోరాటం చేస్తోందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రం, కేంద్రం ఇద్దరూ దొంగలేనని, ఇద్దరి మధ్య రైతులు నలిగిపోతున్నారని ఆరోపించారు. రుణమాఫీ వడ్డీ చెల్లింపుకే పోతుందన్న ఆయన... రుణ మాఫీ పథకం కాదు వడ్డీ మాఫీ పథకమని విమర్శించారు. 4 ఏళ్లు గడుస్తున్నా

మిగతా... 2లో



దివ్యాంగులు ఆత్మస్థయిర్యంతో

## ముందుకు సాగాలి

- వారికి అండగా తెలంగాణ ప్రభుత్వం చేయూత
- వికలాంగ దినోత్సవం సందర్భంగా కెసిఆర్ సందేశం

హైదరాబాద్,డిసెంబర్3 (ప్రజామంటలు): ప్రపంచంలో సంపూర్ణ మానవుడు అంటూ లేరని, సమస్యలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం ద్వారానే జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మన్యూనతకు లోనవకుండా, ఆత్మస్థైర్యంతో లక్ష్యాలను సాధించాలని దివ్యాంగులకు సీఎం పిలుపునిచ్చారు. ఆసరా అవసరమైన దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తున్నదనీ, తెలంగాణ రాష్ట్రం దివ్యాంగుల సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దివ్యాంగుల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని అత్యుత్తమ రాష్ట్రంగా గుర్తించి కేంద్రం అవార్డులు అందించిన విషయాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధను కనబరిచే ఉద్దేశంతో మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి దివ్యాంగుల (వికలాంగుల) శాఖను ప్రత్యేక శాఖగా స్వతంత్ర విభాగంగా ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు దివ్యాంగులకు రూ. 500 పెన్షన్‌తో సరిపడితే, స్వరాష్ట్రంలో ఒక కుటుంబంలో ఎంతమంది దివ్యాంగులు ఉంటే అంతమందికి రూ.3016 పింఛన్ అందిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తున్నామని చెప్పారు

మిగతా... 2లో



అన్నిరంగాలకు కేరాఫ్ అడ్రస్‌గా

## హైదరాబాద్

వైద్యవృత్తి ఎంతో ఉన్నతమైనది

- మా అమ్మకూడా నన్ను డాక్టర్ కావాలనుకుంది
- ఉమెన్ ఇన్ మెడిసిన్ కాంక్లేవ్‌లో మంత్రి కెటిఆర్

హైదరాబాద్,డిసెంబర్3(ప్రజామంటలు): వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదని మంత్రి కేటీఆర్ అన్నారు. వారి సేవలు అమోఘమన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో వారు ప్రాణాలకు తెగించి సేవలు చేశారని అన్నారు. ప్రతి ఇంట్లో వారి పిల్లల్లో ఒకరైన డాక్టర్ కావాలని కోరుకుంటారు. అలానే నేనూ డాక్టర్ అవ్వాలని మా అమ్మ కోరుకుందని మంత్రి చెప్పారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్‌లో జరిగిన ఉమెన్ ఇన్ మెడిసిన్ కాంక్లేవ్‌కు మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైద్యులు కుటుంబ జీవితాన్ని త్యాగం చేస్తారన్నారు. ఎప్పుడు ఏ ఎమర్జెన్సీ ఉన్నా అటెండ్ అవుతారని తెలిపారు.

మిగతా... 2లో

## నిప్పు లేనిదే పొగ వస్తుందా..?

- కవితకు లిక్కర్ స్కామ్‌లో సంబంధం ఉంది
- కెసిఆర్ అంత అవినీతి కుటుంబం మరోటి లేదు
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్


యాదాద్రి భువనగిరి,డిసెంబర్3: నిప్పు లేనిదే పొగ వస్తుందా..? అలాగే ఏ సంబంధం లేకుండానే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ నోటీసులు ఇస్తుందా..? అని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత కోమటిరెడ్డి

మిగతా... 2లో





## ప్రజానాడి






## ధరణి పోర్టల్ అక్రమాల పుట్ట

- పేదల భూములు కాజేయడానికే పెట్టారు
- పాదయాత్రలో బండి సంజయ్ ఆరోపణలు

నిర్మల్,డిసెంబర్3(ప్రజామంటలు): ధరణి పోర్టల్ అక్రమాల పుట్ట అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. భూములు కాజేయడానికే దానినిపెట్టాని అన్నారు. దీనిపై సమగ్ర విచారణజరగాలని,అలాగే

మిగతా... 2లో

## టిఆర్ఎస్,బిజెపిల దోస్తీ బయటపడింది

- కవితను ఇంట్లోనే విచారిస్తామనడంపై రేవంత్

హైదరాబాద్,డిసెంబర్3 (ప్రజామంటలు): టీఆర్ఎస్, బీజేపీలవి కుమ్మక్కు రాజకీయాలని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు.

మిగతా... 2లో



బిజెపి పాలిత రాష్ట్రాల్లో

## అభివృద్ధి డొల్ల

- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ట్రబుల్స్
- అభివృద్ధిలో తెలంగాణె దేశంలో ఆదర్శం
- పిట్లంలో 30 పడకల ఆసుపత్రికి మంత్రి హరీష్ శంకుస్థాపన

కామారెడ్డి,డిసెంబర్3(ప్రజామంటలు): బిజెపి గొప్పలు చెబుతున్న డబుల్ ఇంజిన్ పాలిత రాష్ట్రాల్లో అంతా డొల్లేనని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమం వెనుకబడిందని హరీశ్ రావు అన్నారు. తెలంగాణలో మాత్రమే అభివృద్ధి నమూనా కళ్లకు కనిపిస్తుందని అన్నారు. కామారెడ్డి జిల్లా పిట్లంలో 30 పడకల సీహెచ్‌సీ ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన చేసి, వ్యవసాయ మార్కెట్ వాణిజ్య దుకాణముల సముదాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక వైద్యారోగ్యం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. డయాలసిస్ పేషంట్ల సమస్యలు గుర్తించిన సీఎం కేసీఆర్ అందుబాటులోనే కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. 'తెలంగాణ ఏర్పాటుకు ముందు 3 డయాలసిస్ సెంటర్లు ఉంటే, ఇప్పుడు 83 కు పెంచుకున్నాం. ఇటీవలే 8 మెడికల్ కాలేజీలు ప్రారంభించాం. 157 మెడికల్ కాలేజీల్లో తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీని కూడా కేంద్రం ఇవ్వలేదని' ఆయన వెల్లడించారు. కామారెడ్డిలో మెడికల్ కాలేజీని త్వరలో ప్రారంభిస్తామని, ఎంత మంది ఉంటే అంత మందికి కేసీఆర్ కిట్స్, న్యూట్రిషన్ కిట్ ఇస్తామని వివరించారు.

మిగతా... 2లో



# ధరణి పోర్టల్ అక్రమాల పుట్ట

(మొదటి పేజీ తరువాయి)
ఎత్తేయాలని అన్నారు. రాష్ట్రంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేవు కానీ బెల్ట్ షాపులు మాత్రం కచ్చితంగా ఉంటాయని బండి సంజయ్ విమర్శించారు. నిర్మల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న బండి సంజయ్.. దిలావర్పూర్ లోని శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రంలోని బెల్ట్ షాపులన్నీ సీఎం కేసీఆర్ దుకాణాలేనని ఆరోపించారు. వేరే దేశాల్లో పెట్టుబడులు పెట్టి లిక్కర్, డ్రగ్స్, క్యాసినో దందాలు నిర్వహిస్తున్న ఘనత కేసీఆర్ కూతురిదేనని ఆరోపించారు.

రైతుబంధు పేరుతో రైతులను కేసీఆర్ మోసం చేస్తు న్నారని బండి సంజయ్ ఆరోపించారు. ధరణి పోర్టల్ లోపాలపుట్ట అని, ధరణితో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. నిరుపేదల భూము లను కాజేసేందుకే ధరణిని తీసుకువచ్చారని అన్నారు. బీజేపీ అధికారం లోకి వస్తే సంక్షేమ పథకాలన్నీ మరింత మెరుగ్గా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# టిఆర్ఎస్, బిజెపిల దోస్తీ బయటపడింది

(మొదటి పేజీ తరువాయి)
రెండు పార్టీల కుమ్మక్కు రాజకీయాలను తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీకి చేరుకున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి.. తెలంగాణ మలి దశ ఉద్యమ అమ రుడు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ లిక్కర్ స్కాం కేసులో మిగతా వారిని ఢిల్లీలో విచారించి ఎమ్మెల్సీ కవితను మాత్రం అనుమతి కోరుతున్నారని, ఇక్కడే అసలు విషయం ఏంటో తెలుస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. నిజంగా కేసీఆర్ అవినీతి చిట్టా బయట పెట్టాలంటే కోకాపేట భూములు, ఇతర కేసులపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంలో లక్షకోట్లు అవినీతి జరిగిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, ఇతర మంత్రులు ఆరోపించినా ఎందుకు విచారణచేయడం లేదన్నారు. గతంలో ఎన్నికల కమిషన్‌కు తాను చేసిన ఫిర్యాదులపై ఇప్పటికీ స్పందన లేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో అయిదు రోజులు ఎలక్షన్ కమిషన్ అపాయింట్ మెంట్ కోసం ప్రయత్నించినా ఇవ్వలేదని చెప్పారు. డిసెంబర్ 6వ తేదీ లోపు స్పందించకపోతే ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు చెల్లకుండా పోతుందన్నారు. తెలంగాణలో బెంగాల్ తరహా ప్రయోగం జరుగుతోందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ వార్ ఒక వీధి నాటకమని కామెంట్ చేశారు.

# దేవాదాయశాఖ నిర్లక్ష్యంపై వినూత్న నిరసన

### కార్యాలయ పరిసరాలు పరిశుభ్రం చేస్తూ ఆందోళన

**హైదరాబాద్,డిసెంబర్3:** దేవాలయాల నిర్వహణలో దేవాదాయ శాఖ అధికారుల తీరుకు ఓ బీజేపీ నేత వినూత్నంగా తన నిరసనను తెలిపాడు. సికింద్రాబాద్‌కు చెందిన బీజేపీ నాయకుడు శ్యామ్ సుందర్ అబిడ్స్ బొగ్గుల కుంటలోని దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయ ప్రాంగణంలో పిచికారీ చేస్తూ పరిసరాలను శుభ్రం చేశాడు. తాను సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి ఆలయంలో అర్చన కోసం వెళ్ళినప్పుడు... అమ్మవారి విగ్రహం మీద పురుగులు తిరగడం చూసి అక్కడి అధికారులను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. తననే శుభ్రం చేసుకోవాలని అధికారులు మాట్లాడిన తీరుకు నిరసనగా దేవాదాయ శాఖ కార్యాలయాన్ని పరిశుభ్రం చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేశానని స్పష్టం చేశారు.

# మధ్యప్రదేశ్‌లో కొనసాగుతున్న జోడో యాత్ర

(మొదటి పేజీ తరువాయి)
సీనియర్ నేతలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు గైర్హాజరు కానున్నారు. రాహుల్‌గాంధీ, దిగ్విజయ్ సింగ్, జైరాం రమేష్‌లు సమావేశాల్లో పాల్గొనడం లేదని శనివారం సంబంధిత వర్గాలు తెలిపాయి. వీరిరువురు రాహుల్‌గాంధీతో పాటు భారత్ మధ్యప్రదేశ్‌లో ప్రస్తుతం జోడో యాత్రలో పాల్గొంటున్నారు.



జోడో యాత్రను మధ్యలో నిలిపివేయడం అధిష్టానానికి ఇష్టంలేదని .. అందుకే సీనియర్ నేతలు శీతాకాల సమావేశాలకు గైర్హాజరుకానున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి.పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 7వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సమావేశాలు ఒక నెలరోజులు ఆలస్యంగా ప్రారంభంకానున్నాయి. మరోవైపు రాజ్యసభ ప్రతిపక్ష నేత కొనసాగింపుపై సోనియాగాంధీ అధ్యక్షతన వ్యూహాత్మక కమిటీ సమావేశం జరగనుంది. ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడిగా ఉన్న మల్లికార్జున్ ఖర్గే ఒక వ్యక్తి, ఒకే పదవి పాలసీని దృష్టిలో ఉంచుకుని గతనెలలో విపక్షనేత పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ సమావేశాల వరకు ఆయనను కొనసాగించాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాహుల్ భారత్‌జోడో యాత్ర మధ్యప్రదేశ్‌లో కొనసాగుతోంది. శనివారం మధ్యప్రదేశ్ లో యాత్ర 11వ రోజుకి చేరుకుంది. మధ్యప్రదేశ్‌లోని అగర్‌మాల్వా జిల్లాలో రాహుల్ గాంధీకి వినూత్న స్వాగతం లభించింది. పాదయాత్రలో భాగంగా శుక్రవారం సాయంత్రం తనోడియా పట్టణానికి చేరుకున్న ఆయన టీ కోసం స్వల్ప విరామం తీసుకున్నారు. ఆ సమయంలో రెండు లాబ్రడార్ జాతికి చెందిన కుక్కలు పూల బుట్టను అందించి స్వాగతం పలికాయి. అనంతరం రాహుల్...వాటితో ఫొటోలు దిగారు. లిజో, రెగ్జీ అని పిలుచుకునే అవి ఇండోర్ నివాసి అయిన సర్వమిత్ర నాచన్‌కి చెందినవి. రాహుల్ పాద యాత్రలో ప్రత్యేకతను చాటుకోవడం కోసం ఆరేళ్ల వయసున్న ఆ కుక్కలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

# బిజెపి పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి డొల్ల

(మొదటి పేజీ తరువాయి)
మాతృ మరణాలు తగ్గించడంలో తెలంగాణ అగ్ర స్థానంలో ఉందని తెలిపారు. తెలంగాణలో 2016 పింఛను ఇస్తే, గుజరాత్ లో 750 ఇస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు పింఛన్ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మహారాష్ట్ర, కర్ణాటకలో కరెంట్ కోతలున్నాయని ఇచ్చే 8, 9 గంటలకు ముక్కుపిండి



వసూలు చేస్తారని ఆరోపించారు.దేశంలో రైతులకు ఉచితంగా కరెంట్ ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. బీజేపీ నాయకులది మాటలు ఎక్కువ చేతలు తక్కువని విమర్శించారు. ' ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇప్పటివరకు 16 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సింది 16 లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా పేదలు, నిరుద్యోగుల ఉసురు తీశారని' హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం కేసీఆర్ మొత్తం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కాపీ కొట్టి దేశంలో అమలు చేస్తున్నారని వెల్లడించారు.మోటార్లకు మీటర్లు పెడితే రూ.6 వేలు ఇస్తామని కేంద్రం చెబుతున్నాకేసీఆర్ ససేమిరా అంటూ గొంతులో ప్రాణం ఉండగా మీటర్లు పెట్టను అని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే బీబీ పాటిల్, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే తదితరులు పాల్గొన్నారు.

# నిప్పు లేనిదే పొగ వస్తుందా..?

(మొదటి పేజీ తరువాయి)
రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ కుటుంబం చేసినంత అవినీతి భారతదేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ కూడా చేయలేదని ఆరోపించారు. భువనగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తూ తుగ్లక్ లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ తుగ్లక్ మాదిరిగా ఎప్పుడు ఏం చేస్తారో..? ఏం మాట్లాడుతారో తెలియదన్నారు. ముందస్తుకు పోతారేమో కూడా తెలియ దన్నారు. నలుగురు ఎమ్మెల్యేలను కొని బీజేపీ తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని ప్రయత్నిస్తోందని కేసీఆర్ ఆరోపించినప్పుడే ఆయనకు మతి స్థిమితం పోయినట్లు అర్థమవుతుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. తమ కుటుంబంపై దర్యాప్తు సంస్థలు విచారణ చేస్తున్న విషయాన్ని..మునుగోడు ఉప ఎన్నిక నుంచి ప్రజలను డైవర్ట్ చేయడం కోసమే ఎమ్మెల్యేల కొనుగోలు విషయాన్ని కేసీఆర్ తెర ముందుకు తెచ్చారని ఆరోపించారు. నిప్పులేనిదే పొగ వస్తుందా..? ఏ సంబంధం లేకుండానే ఎమ్మెల్సీ కవితకు సీబీఐ నోటీసులిస్తుందా..? అని ప్రశ్నించారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ తన స్వార్థం కోసం అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబ, నియంత పాలనను అంతమొందించడానికి కాంగ్రెస్ పార్టీ బలహీనపడడం వల్లే బీజేపీలో చేరానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచి ఉనికి లేకుండా చేశారని విమర్శించారు. కమ్యూనిస్టు తోక పార్టీలన్న కేసీఆర్ వంచనే ఇప్పుడు ఆ పార్టీలు చేరాయని, కేసీఆర్ తోనే తమ భవిష్యత్తని భావిస్తున్నాయని ఎద్దేవా చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని అవినీతికి పాల్పడిన కేసీఆర్ కుటుంబం..రాబోయే రోజుల్లో జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కేంద్రం కూడా కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

# రైతుల సమస్యల పరిష్కారం కోసమే కాంగ్రెస్ పోరాటం

(మొదటి పేజీ తరువాయి)
రూ.1లక్ష రుణ మాఫీ కాలేదని విరుచుకుపడ్డారు. కేవలం రూ.30 వేలు మాత్రమే మాఫీ చేశారని తెలిపారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్ననాలుక ఊడిపోయింద న్నట్లుగా ధరణితో సమస్య మరింత పెరిగిందని చెప్పారు. క్వింటాల్‌కి 5 కిలోలు కోత విధిస్తున్నారని, తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఇదే కొనసాగుతోందన్నారు. అధికారుల యంత్రాంగం చేతిలో ఉన్నా అరికట్టలేకపోవడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. వడ్డీ చెల్లిస్తేగానీ కొత్త రుణం ఇవ్వడం లేదన్న జీవన్ రెడ్డి... ఎస్సారెస్పీ కాలువకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయాలని కోరారు. రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసిన రాయితీలన్నీ అమలు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ధరణి వెబ్ సైట్‌తో రైతుల భూ సమస్యలు ఎక్కువ అయ్యాయన్న ఆయన... అక్షాంశ, రేఖాంశల ఆధారంగా హద్దులు నిర్ణయించేందుకు కేంద్ర ప్రభుత్వం తొలి విడతగా రాష్ట్రానికి రూ.120 కోట్లు నిధులు ఇచ్చిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ పరంగా చేపడుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం చక్కెర ఫ్యాక్టరీని మూసివేసిందని తెలిపారు. ముఖ్యమంత్రికి చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముందుగా 51 శాతం వాటా తేల్చాలన్న జీవన్ రెడ్డి... చక్కెర ఫ్యాక్టరీ ఎలా నడిపించాలో చెప్తానన్నారు. 2018లో సూరమ్మ ప్రాజెక్ట్‌కు మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారు, టెండర్ అయింది కానీ కొత్తది కట్టలేదని, ఉన్నది తెగిపోయిందని జీవన్ రెడ్డి ఆరోపించారు. నారాయణపూర్ మత్తడి నిర్మాణానికి అనుగుణంగా కట్ట నిర్మించలేదని చెప్పారు. 1.60 లక్ష ఎకరాలకు సాగుకు నీరందించే నారాయణపూర్ రిజర్వాయర్ ఎండిపోయిందని తెలిపారు. అరగుండాల ప్రాజెక్ట్ పునర్నిర్మాణం కోసం ఎటువంటి చర్యలు తీసుకో లేదన్న ఆయన.. మోతే చెరువుకు రెండు సార్లు గండి పడిందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కార్యాచరణ రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని కాంగ్రెస్ చేపడుతున్న నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

(మొదటి పేజీ తరువాయి)
దివ్యాంగులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితబంధు పథకాలతోపాటు ఇతర పథకాల్లో 5 శాతం రిజర్వేషన్, ఉద్యోగ నియామకాల లో 4 శాతం రిజర్వేషన్‌ను అమలుచేస్తున్నామని సీఎం అన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న దివ్యాంగుల కోసం ఉచిత కోచింగ్‌తోపాటు మెటీరియల్, ఉద్యోగ సర్వీసుల్లో ప్రత్యేక అలవెన్సులు, ఎకనామిక్ రిహాబిలిటేషన్ సెంటర్లు, దివ్యాంగుల సలహా మండలి, ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వెల్లడించారు. దివ్యాంగులకు అవసరమైన వీల్‌చైర్లు, త్రీ వీలర్ స్కూటీలు, చేతికర్రలు మొదలైనవి సమకూరుస్తూ రోజువారి జీవితంలో వారు ఎదుర్కొనే ప్రతిబంధకాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక విద్యను అందించేందుకు ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు ఏర్పాటు చేయడంతోపాటు ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని సీఎం కేసీఆర్ అన్నారు. ఇలా అవకాశమున్న ప్రతీచోట వారి అత్మ గౌరవాన్ని, ఆత్మస్థైర్యాన్ని, సాధికారతను పెంచే దిశగా అవసరమైన అన్ని కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదని వెల్లడించారు. రాబోయే కాలంలో దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరెన్నో కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నదని పేర్కొన్నారు. దివ్యాంగులను మనలో ఒకరుగా ఆదరిస్తూ వారి సాధికారత కోసం సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

# అన్నిరంగాలకు కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)
వైద్యరంగంలో మహిళలు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. వైద్యులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అన్ని రంగాలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారిం దని చెప్పారు. తెలంగాణ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని తెలిపారు.మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడానికి వీ-హబ్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో మహిళా యూనివర్సిటీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. జెండర్ ఈక్వాలిటీ పాలించే రాష్ట్రాల్లో తెంగాణ ఒకటన్నారు. కొన్నేండ్లుగా భారతీయ వైద్యరంగం ఎంతో పురోగతి సాధించిందని అన్నారు. కరోనా సమయంలో ఏఐజీ ఆస్పత్రి మంచి సేవలు అందించిందని చెప్పారు. మహిళలు వ్యాపారంలో రాణించేలా విహబ్ ఏర్పాటు చేయడంతో పాటు తగిన ప్రోత్సాహం అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని తెలిపారు. కొత్త టెక్నాలజీ వల్ల ఉపయోగం ఉండాలని సీఎం కేసీఆర్ ఎప్పుడు అంటుంటారని చెప్పారు.

# విద్యార్థిపై ప్రొఫెసర్ అత్యాచారయత్నం

(మొదటి పేజీ తరువాయి)
విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కీచక ప్రొఫెసర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. పాఠాలు చెప్పాల్సిన ప్రొఫెసర్ పాడు పనులు చేస్తే ఎలా అని విద్యార్థులు మండిపడ్డారు. ప్రతి చోట మహిళలకు రక్షణ లేకుండాపోయిందని వాపోయారు.


# ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం

### రిజర్వేషన్లను 76శాతానికి పెంచిన సిఎం

**రాయ్‌పూర్,డిసెంబర్3(ప్రజామంటలు):** ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు,విద్యాసంస్థల్లో రిజర్వేషన్ల కోటా 76 శాతానికి పెంచింది. ఈ మేరకు శాసనసభలో రెండు బిల్లులను ఆమోదించింది. స్పీకర్ నేతృత్వంలో ఛత్తీస్‌గఢ్ ఎమ్మెల్యేలంతా ప్రధానిని కలిసి... ఈ సవరణ బిల్లులను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరాలని విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లుల ప్రకారం షెడ్యూల్ తెగలకు 32 శాతం, ఇతర వెనకబడిన కులాలకు 27 శాతం, షెడ్యూల్ కులాలకు 13 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. మరో 4 శాతం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కేటాయించారు. ఇంత భారీ ఎత్తున రిజర్వేషన్లను పెంచడం దేశచరిత్రలోనే ఇదే తొలిసారి. ఏ రాష్ట్రం ఇంత పెద్ద ఎత్తున సాహసం చేయలేదు. జనభా ప్రతిపాదికన రిజర్వేషన్లను పెంచినట్లుగా సీఎం భూపేశ్ బఘేల్ వెల్లడించారు.

# ధరణిపై అడ్డగోలుగా మాట్లాడడం సరికాదు

### భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం
### పోర్టల్ గురించి తెలియకుండా వాగుతున్నారు
### మండిపడ్డ మంత్రి హరీష్ రావు
### మంత్రి హరీష్ రావుకు జిల్లాలో నిరసన సెగ



**కామారెడ్డి,డిసెంబర్3(ప్రజామంటలు):** భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్‌పై అడ్డగోలు మాట్లాడటం సరికాదని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆ పోర్టల్ గురించి తెలుసుకోకుండా కొంత మంది మూర్ఖులు ఏదేదో వాగుతున్నారని మండిపడ్డారు. రూపాయి లంచం లేకుండా పట్టా పాస్ పుస్తకాలు ఇంటికి వస్తున్నాయి. త్వరలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలను పరిష్కారిస్తామన్నారు. ధరణితో అవినీతి తగ్గింది. పారదర్శకత పెరిగింది. వేగవంతమైన పాలన అందుతుందని మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల అధికారులు కూడా ధరణి పోర్టల్‌ను చూసి చాలా నేర్చుకున్నారని తెలిపారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటైన డోంగ్లి మండలాన్ని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. మండల కార్యాలయం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. డోంగ్లి మండలం ఏర్పాటు ఎన్నో ఏళ్ల కల. ఆ కలను నిజం చేసింది సీఎం కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. కొత్త జిల్లాలు, మండలాలు, పంచాయతీలు ఏర్పాటు చేసుకున్నాం. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఉన్న 466 మండలాలను 612 కుపెంచామన్నారు.టీడీపీ పోయి, కాంగ్రెస్ వచ్చింది. నీళ్ళ బాధ పోలేదు. టీఆర్ఎస్ వచ్చాకే నీళ్ళ బాధలు పోయాయని మంత్రి గుర్తు చేశారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీళ్ళు ప్రతి ఇంటికి ఇచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. హర్ ఘర్ కో జల్ పేరిట దేశం మొత్తం అమలు చేస్తున్నారు. చెరువులు బాగు చేసుకున్నాం. మిషన్ కాకతీయ కాపీ కొట్టి అమృత్ సరోవర్ అన్నారు. రైతు బంధు కాపీ కొట్టి, కిసాన్ సమ్మన్ యోజన ద్వార ఇస్తున్నారు. నాందేడ్ నుండి సర్పంచులు వచ్చి మమ్మల్ని తెలంగాణలో కలపాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇదిలావుంటే కామారెడ్డి జిల్లాలో మంత్రి హరీష్ రావుకు నిరసన సెగ తగిలింది. నిరుద్యోగ భృతి చెల్లించాలంటూ బీజేపీ యువ మోర్చా నాయకులు పిట్లం మండలంలో ఆందోళన చేపట్టారు. మంత్రి హరీష్ రావు గో బ్యాక్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. హరీష్ రావును అడ్డుకునేందుకు బీజేపీ యువమోర్చా నేతలు ప్రయత్నించారు. కాన్వాయ్ ఎదుట ఆందోళనకు దిగారు. దీంతో నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో కాసేపు అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది.

# కవితకు నోటీసులు... తెలంగాణలో ప్రకంపనలు

(మొదటి పేజీ తరువాయి)
సీబీఐ, ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణ కొనసాగిస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటి వరకు దాదాపు ఆరుగురిని కేంద్ర దర్యాప్తు సంస్థలు అదుపులోకి తీసుకున్నాయి. డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా అనుచరుడు విజయ్ నాయర్, తర్వాత ఆప్ కు చెందిన అమిత్ అరోరాను ఈడీ అరెస్ట్ చేసింది. సీబీఐ స్పెషల్ కోర్టు ముందు అమిత్ అరోరాను హాజరుపరిచిన సందర్భంలో దాఖలు చేసిన రిమాండ్ రిపోర్ట్ లో కవిత పేరును ఈడీ పేర్కొంది. సౌత్ గ్రూప్ రూ.100 కోట్ల ముడుపులు చెల్లించిందని, సౌత్‌గ్రూప్‌ను శరత్ చంద్రారెడ్డి, కల్వకుంట్ల కవిత, వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి నియంత్రించారని తెలిపింది. సౌత్ గ్రూప్ ద్వారా రూ.100 కోట్లను ఆప్ నేత విజయ్ నాయర్‌కు ఇచ్చినట్లు వెల్లడించింది. అమిత్ అరోరా తన స్టేట్‌మెంట్లో ఈ విషయం ధ్రువీకరించారని ఈడీ రిమాండ్ రిపోర్ట్ పేర్కొంది. కాగా, వీరిలో తెలంగాణకు చెందిన రాబిన్ డిస్టీలర్స్ లో డైరెక్టర్ బోయినపల్లి అభిషేక్, అరబిందో ఫార్మా ఎండి శరత్ చంద్రా రెడ్డిలను దర్యాప్తు సంస్థలు ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీరిద్దరు తిహార్ జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. సౌత్ గ్రూప్ లో శరత్ చంద్రారెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు సీబీఐ స్పెషల్ కోర్టులో ఈడీ వాదనలు కూడా వినిపించింది. అలాగే, బోయినపల్లి అభిషేక్ సౌత్ గ్రూప్ కు రూ.100 కోట్లను చేర్చడంలో ఉన్నట్లు గుర్తించింది. కాగా, అమిత్ అరోరా రిమాండ్ రిపోర్ట్ లో కవిత పేరు రావడంపై సీబీఐ ప్రశ్నించే అవకాశం ఉంది. ఇదిలావుంటే నిజాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని, పాపాల చిట్టు బయటపడుతుందని బిజెపి నేత, మాజీ ఎంపీ విజయశాంతి స్పందించారు. చేసిన పాపాలు పండుతున్నాయనిచెప్పారు. కవిత పాత్ర ఉందా లేదా అనేది ఏజెన్సీలు నిర్ధారిస్తాయన్నారు. ఎవరనీ టార్గెట్ చేయాల్సిన అవసరం బీజేపీకి లేదని వివరించారు. ఈడీ, సీబీఐ చేసింది చాలా తక్కువ అన్న విజయశాంతి.. ఇంకా బయటకు రావాల్సింది చాలా ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ ఎన్నికల వ్యూహం ఏమిటో త్వరలోనే చెబతామన్నారు. తప్పు చేయలేదంటున్న వారు ,ఏమీ చేయకపోతే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కాగా దేశవ్యాప్తంగా పెను సంచలనం కలిగించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సీ కవిత పేరు రావడం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు కలిగించింది. ఓ వైపు అరెస్టులు కొనసాగుతున్న వేళ.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు మరో మలుపు తిరిగింది. రిమాండ్ రిపోర్టులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎమ్మెల్సీ కవిత పేరును చేర్చింది. లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితతో పాటు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్లను ఈడీ రిపోర్టులో చేర్చింది.

# పోలీస్ కమిషనర్‌గా రంగనాథ్ బాధ్యతలు స్వీకరణ

**వరంగల్,డిసెంబర్3:** పోలీస్ కమిషనర్‌గా ఏవీ రంగనాథ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సామా న్యులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. సమస్యల గురించి తెలుసన్న ఆయన.. భూసమస్యల్లో జోక్యం చేసుకోమని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే మాత్రం ఊరుకోమని హెచ్చరించారు. రాజకీయ విమర్శలు వ్యక్తిగతంగా చేస్తే, రెచ్చగొట్టే విధంగా ఉంటే చట్ట పరంగా చర్యలు తప్పవని ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో టార్గెట్ చేసి విమర్శలు చేస్తే కూడా సహించమని చెప్పారు. ప్రజలతో అనునిత్యం టచ్ లో ఉంటానన్న ఆయన.. రాజకీయాలకు అతీతంగా సామాన్యుడి సేవే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.



## ఆర్డీవో కార్యాలయం ముందు స్వర్ణకార సంఘం నిరసన

**జగిత్యాల డిసెంబర్ 03 (ప్రజామంటలు):** స్వర్ణకారులు ఆత్మహత్యల గురించి రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపు మేరకు శనివారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు తొగిటి గంగాధర్ మాట్లాడుతూ.... కార్పొరేట్ జ్యువెల్లర్స్ షాప్ల మూలంగా ఉపాధిని కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూత అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో చేతివృత్తులకు మళ్ళీ మంచి రోజులు వస్తాయని భావించి, తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమికను పోషించిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులకు రాష్ట్ర ఏర్పాటు తరువాత కూడా ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూడా స్వర్ణకారుల మనుగడను దెబ్బతీసే విధంగా కార్పొరేట్ తరహాలో నూతనంగా జ్యువెల్లరీ షోరూంలు విరివిగా ఏర్పడుతున్నాయన్నారు. దీంతో అనాదిగా తమ కులవృత్తులనే నమ్ముకొని, వృత్తి పైనే ఆధారపడిన స్వర్ణకార కుటుంబాలు పనులు కరువై రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది అన్నారు వెంటనే స్వర్ణకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చేతి వృత్తిదారులను రాయితీతో కూడిన ఋణాలు అందించాలని కోరారు. అలాగే జగిత్యాల పట్టణములో విశ్వకర్మ వీధి మార్కెట్ వెనుక ఖాళీ స్థలములో తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతచారి విగ్రహమును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏనుగుని రవికుమార్, తుమ్మలపల్లి సంతోష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మేదరి సంఘం నూతన కార్యవర్గం

జగిత్యాల డిసెంబర్ 03 (ప్రజామంటలు): జిల్లా మేదరి సంఘం నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని



మర్యాదపూర్వకంగా కలవగా శుభా కాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో జిల్లా నూతన అధ్యక్షులు గా ఎన్నికైన ఇందురు గంగాధర్, కోశాధికారి శ్రావణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు చింత రమేష్, కార్యవర్గ సభ్యులు కిషన్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో "శ్రీకాంత్ చారి వర్ధంతి"

**చిగురుమామిడి డిసెంబర్ 03 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమర వీరుడు కాసోజు శ్రీకాంతచారి 13వ వర్ధంతి కార్యక్రమం మండల విశ్వబ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షుడు రాజ్



కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నీరుగారిపోతున్న సమయాన ప్రాణాన్ని పణంగా పెట్టి మండే నిప్పు కణిక అయ్యి అందరిలో ఉద్యమ పోరాట స్ఫూర్తిని నింపి తెలంగాణ రాష్ట్ర సాధనకై అసువులు బాసిన అమరుడు కాసోజు శ్రీకాంతచారి ఆయన విగ్రహాన్ని ట్యాంకు బండ్ పై ఏర్పాటు చేయాలని జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, శ్రీకాంత్ చారి జీవిత గాథను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు శ్రీమంతుల శ్రీనివాస్ చిగురుమామిడి మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, కోశాధికారి గుగ్గిళ్ళ వేణుమాధవ్, ఉపాధ్యక్షులు అనువోజు బాలకృష్ణమచారి, సదాచారి, తిరుపతి, రాజయ్య, సూర్యప్రకాష్, చిరంజీవి, రాములు, బాలకృష్ణ, నరేష్, శ్రీనివాస్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి చెక్కులు

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల డిసెంబర్ 03 (ప్రజామంటలు):** పట్టణానికి చెందిన 93 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 33 లక్షల 40 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అనంతరం మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. వివిధ రోగాలతో శస్త్ర చికిత్సలు



చేసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎం సహాయ నిధి ఒక వరం అని అన్నారు. జగిత్యాల మెడికల్ హబ్ గా మారిందని,100 కు పైగా వైద్యులు సేవలు అందుబాటులో ఉన్నాయని ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కంటే ఆరోగ్యశ్రీ లో అత్యధిక వైద్య సేవలు తెలంగాణ రాష్ట్రం లో అందుతున్నాయి అని అన్నారు. కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని నమ్మవద్దని ముఖ్యమంత్రి సభ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చేతి వృత్తులకు సమగ్రమైన చట్టపరమైన రక్షణ కల్పించాలి

**జనగామ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** చేతి వృత్తులకు సమగ్రమైన చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది అనే అభిప్రాయం ఈ మధ్యకాలంలో వినబడుతుంది. అందులో ప్రధానంగా నాయిబ్రాహ్మణ (మంగళ) వృతి ఒకటి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు రాజ్యాధికారం అందుకోలేని కులాలు మనుగడ సాగించలేవు అంతరించిపోతాయి అన్నారు,అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి నేటి స్వరాష్ట్రం వరకు తెలంగాణలో మంగళ వారి పరిస్థితి అలాగే ఉంది మంగళవారు సేవ పరమైన కులంగా అంటరానితనానికి దూరంగా ఉందని బ్రిటిష్ పరిపాలనలో షెడ్యూల్ కులాల జాబితా నుండి తొలగించి వెనకబడిన కులాల జాబితా ఎ లో చేర్చారు. తెలంగాణ ప్రాంతంలో మంగళవారి సేవ అనిర్వచనీయం అని చెప్పవచ్చు. అంటరానితనం అవహేళన చిన్నచూపు కుల మత వర్గ భేదాలు విరాజిల్లుతున్న సమయాన గుడిసె నుండి మేడలోనున్న దొర పటేల్ బిడ్డ వరకు గర్భం దాల్చిన నుండి బిడ్డ పుట్టే సమయం వరకు జాగ్రత్తలు చెప్పి ప్రసవ సమయంలో బిడ్డ అడ్డం తిరిగిన పేగు మెడకేసుకున్న గాని సుఖ ప్రసవం చేసి తల్లిదండ్రుల చేతులలో వారి వారసత్వం బిడ్డను పైలంగా అప్ప చెప్పి పురుడు చేసి పేరు పెట్టేది మంగళ మంత్రసాని. మంత్రసాని అనే వారిని ఎక్కడ గుర్తించలేదు. నేటి ఆధునిక సమాజానికి తెలిసిన ఒకే ఒక విషయం మంగళవారు అంటే కటింగ్ గడ్డాలు చేసేవారు అని మాత్రమే తెలిసేలా పాలకులు చేశారు. ఇదంతా చాలానట్టు నేడు కార్పొరేట్ కాలనాగుల రూపంలో మెల్లగా వృత్తిలోకి చేరి వ్యాపార కోణంలో విస్తరించి సనాతనంగా వంశపారంపర్యంగా చేతి కులవృత్తినే జీవనాధారం చేసుకొని తరతరాలుగా బ్రతుకు వెళ్లదీస్తున్న మంగళ కుటుంబాలను కార్పోరేట్ సెలూన్ వ్యవస్థ రూపంలో కాటువేసి చంపే ప్రయత్నం చేస్తున్నారు. భారతదేశంలో ప్రభుత్వ పెద్దల సహకారంతో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించిన బడా వ్యాపార దిగ్గజం రిలయన్స్ కూడా నేడు మంగళ వృత్తిలోకి ప్రవేశించి మంగళ వృత్తి పనివారికి వారి వృత్తిని దూరం చేసే వారి మనుగడను ప్రశ్నార్థకం చేయాలని చూస్తుంది. ఇదంతా రిలయన్స్ సంస్థ భారత ప్రభుత్వ పెద్దల అండదండలతో చేస్తుందా లేక వ్యాపార కోణంలో చేస్తుందో మంగళ వృత్తి దారులకు అనవసరం. దేశంలో గాని రాష్ట్రంలో గాని కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి చేతివృత్తులకు



సమగ్రమైన చట్టపరమైన రక్షణ కల్పించాలి. వారి కుటుంబాలను ఆదుకోవాలి. 1976 భారత రాజ్యాంగ సవరణ ప్రకారం ప్రాథమిక విధులు అధికరణ 51 బై 6లో మన దేశంలో గల మిశ్రమ సంస్కృతిని మిశ్రమ అద్భుత వారసత్వాన్ని కాపాడుకోవలెను. పైన రాజ్యాంగబద్ధంగా పేర్కొన్న అంశాలను పరిగణలోకి తీసుకొని వారసత్వ సంపద అయినటువంటి చేతి వృత్తులకు హక్కు ఇచ్చి మంగళ వృత్తిదారులను కాపాడాలి, లేదా బ్రిటిష్ కాలంలో ఉన్నట్టు షెడ్యూల్ కులాల్లో మంగళవారిని చేర్చాలని నాయి బ్రాహ్మణ (మంగళ) సంఘం, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్ కోరారు.

## సమగ్ర ఎన్నారై పాలసీ, గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఖతర్ లో ప్రాణాలు అర్పించిన కూలీలకు పరిహారం చెల్లించాలి**

**టిపిసిసి ఎన్నారై విభాగం**

**హైదరాబాద్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ లో టిపిసిసి ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో శనివారం (03.12.2022) విలేఖరుల సమావేశం జరిగింది. టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, టిపిసిసి ఎన్నారై సెల్, గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సౌదీ అరేబియా లోని ఆరాంకో కంపెనీ ఉద్యోగి, గల్ఫ్ కార్మిక నాయకులు సుందరగిరి రాజు గౌడ్ లు విలేఖరుల సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటన విడుదల చేశారు. బొగ్గుబాయి - బొంబాయి - దుబాయి అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమంలో ప్రవాస భారతీయులు, ముఖ్యంగా గల్ఫ్ కార్మికుల పాత్ర మరువలేనిది. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బహుజన ప్రవాసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఉద్యమ ఆకాంక్షను పెంపొందించడంలో ఎంతో కృషి చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సమగ్ర ఎన్నారై పాలసీ, గల్ఫ్ బోర్డు ఏర్పాటు బిల్లును ప్రవేశపెట్టాలి. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 500 కోట్ల వార్షిక బడ్జెట్ ను కేటాయించాలి. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. గల్ఫ్ వలస కార్మికులకు జీవిత బీమా, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ లతో కూడిన 'ప్రవాసీ యోగక్షేమ' అనే పథకం ప్రవేశపెట్టాలి. ఆహార భద్రత, పెన్షన్ మరియు ఆరోగ్యశ్రీ పథకాన్ని గల్ఫ్ కార్మికులకు, వారి కుటుంబాలకు



వర్తింపజేయాలి. ప్రాణాలు అర్పించిన కూలీలను విస్మరించిన ఖతార్ ప్రభుత్వం ఖతర్ లో గత పదేళ్లలో 2,711 మంది భారతీయ వలస కార్మికులు మృతి చెందినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వీరంతా ఫుట్ బాల్ స్టేడియాలు, సంబంధిత నిర్మాణాలలో, ఇతర పనులలో పాల్గొన్నవారు. ఇందులో తెలంగాణ కు చెందిన వారు 100 మంది వరకు ఉన్నట్లు అంచనా. వలస కార్మికుల చెమట చుక్కలతో నిర్మించిన నిర్మాణాలలో ఫిఫా ప్రపంచ కప్ ఫుట్ బాల్ పోటీలు నిర్వహిస్తున్న ఫిఫా కమిటీ, ఖతర్ ప్రభుత్వం 17 బిలియన్ యూఎస్ డాలర్లు (రూ. లక్షా 40 వేల కోట్లు) లాభం ఆర్జిస్తున్నాయి. అయినా మృతులకు పరిహారం ఇవ్వడం లేదు. ఖతర్ మృతులకు పరిహారం ఇప్పించడానికి భారత ప్రభుత్వం దౌత్యపరంగా కృషి చేయాలి.

## దేశ ఆర్థికభివృద్ధిలో వ్యవసాయ రంగం కీలకం

**అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి**

**వ్యవసాయ విద్యాలయాన్ని సందర్శించిన ఆల్ఫోర్స్ ఇ టెక్నో విద్యార్థులు**

**జగిత్యాల డిసెంబర్ 03 (ప్రజామంటలు):** దేశ ఆర్థిక అభివృద్ధిలో వ్యవసాయ రంగం కీలక%శీ%గా వ్యవహరిస్తుందని, వ్యవసాయ రంగంపలు రకాల వనరులు కల్పిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కృష్ణ నగర్ లోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో 7వ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు పోలాసలోని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సందర్శనకు వెళ్లగా జెండా ఊపి క్షేత్ర పర్యటనను నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... వ్యవసాయ రంగం దేశ ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయడమే కాకుండా దేశానికి వెన్నుముక అని అభివానిస్తూ వ్యవసాయ రంగం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండటమే కాకుండా అందులోని అంశాలను విశ్లేషించి తెలుసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించవచ్చని, రైతు దిగుమతి శాతాన్ని పెంచవచ్చని చెప్పారు. నేడు చాలామంది వ్యవసాయ రంగం పట్ల తక్కువ ఆసక్తి ప్రదర్శిస్తున్నారని విచారకరమన్నారు. కొన్ని పల్లెల్లో వ్యవసాయ రంగాన్ని దైవ%శీ%గా భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రధానంగా కావలసిన నీరు అని తెలుపుతూ వర్షాలు సకాలంలో పడినట్లయితే పంటలు చాలా పండి తద్వారా ఎగుమతులు పెరగడానికి కారణమావుతాయాన్నారు.వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే జాతీయ ఆదాయం అభివృద్ధి దిశగా దూసుకెళు ‿ందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. పాఠశాల వార్షిక ప్రవళికలో భాగంగా విద్యార్థులు వ్యవసాయ రంగంపట్ల అవగాహన కల్పించడానికి, అందులో అవలంబిస్తున్న పద్ధతులను విధివిధానాలను ప్రత్యేకంగా తెలియజేయడానికి జగిత్యాల జిల్లా పోలాసలోని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పాఠశాలకు చెందినటువంటి ఏడవ తరగతి



నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు పంపించడం జరిగిందని నరేందర్ రెడ్డి చెప్పారు. క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు అక్కడే అధికారుల యొక్క సమన్వయంతో వ్యవసాయంలో పండించే పంటల గురించి పండించే విధానం వివిధ కాలాల్లో వివిధ పంటలు పంటల సంరక్షణ పాలిమర్ ఫామింగ్ ఎరువులను తయారు చేయడం మరియు భూమి యొక్క పంట పండించే సామర్థ్యం తదితర అంశాలను ప్రయోగాత్మకంగా అధికారుల నుండి తెలుసుకోవడం జరిగిందని చెప్పారు. విద్యార్థులు తెలుసుకున్న విషయాలను సమగ్రంగా నివేదిక తయారు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సిబ్బంది, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల వనరుల కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం

**సైదాపూర్. డిసెంబరు 03 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలంలోని మండల వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మండల విద్యాధికారి కె వెంకట నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యంగా (ప్రత్యేక అవసరాలు) విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఉదయం టి, టీ స్నాక్స్ ఇవ్వడం, అనంతరం భోజనాలు



ఏర్పాటు చేయడం జరిగింది. దివ్యాంగుల తల్లిదండ్రులకు రవాణా ఖర్చులు నిమిత్తం ఒక్కొక్కరికి 50 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు పి. సదయ్య, బి. వెంకటేష్ ఎంఐఎస్ వరలక్ష్మి, సిసీవో మధు, సీఆర్పి లు రమేష్, శ్రీనివాస్ రెడ్డి, మెసెంజర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ ప్లీడర్ గా డీఎల్ పాండు సన్మానించిన ముదిరాజ్ రాష్ట్ర నేతలు

**సికింద్రాబాద్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** హైకోర్టు, సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయవాది డీఎల్ పాండు ఇటీవల ప్రభుత్వ ప్లీడర్ గా నియమితులయ్యారు. ఈసందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి డా. రావుల జగదీశ్వర్ ప్రసాద్ ముదిరాజ్ శనివారం హైదరాబాద్ హైకోర్టు లోని ఆయన ఛాంబర్ లో శాలువాతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్ లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు పులి దివ్య, నీల వరుణ్, నీల శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాంతాచారికి విశ్వబ్రాహ్మణ సంఘ నివాళులు

**వెల్గటూర్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** తెలంగాణ మలిదశ తొలి అమరుడు శ్రీకాంతాచారి 13వ వర్ధంతి సందర్భంగా శనివారం ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం పాలక మండలి వినమ్రంగా



నివాళులు అర్పించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పిస్తూ శ్రీకాంతాచారి ఉద్యమ పోరాట పటిమ, ఆత్మబలిదానం లను కొనియాడారు. ఆయన మరణం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని ఎంతో ఉధృతం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సీపెల్లి శంకర్, ఉపాధ్యక్షుడు మడప రవి చారి, ప్రధాన కార్యదర్శి మడప మనోహర్, కోశాధికారి నాగసముద్రాల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి ఆవుల జయం తో పాటు ఎండపల్లి మండల రెవెన్యూశాఖ అధికారి మెండి ఉదయ్ కుమార్, స్థానిక సర్పంచ్ మారం జలందర్ రెడ్డి, తెరాస పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షుడు సింహాచలం, కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు మూడెకరాల భూమి ఎప్పుడు ఇస్తారు?

**బిజెపి పట్టణ దళిత మోర్చా డిమాండ్**

**జగిత్యాల డిసెంబర్ 03 (ప్రజామంటలు):** ప్రియమైన ముఖ్యమంత్రి ఈ ప్రశ్నలకు బదులివ్వాలని బీజేపీ పట్టణ దళితమోర్చా అధ్యక్షులు నక్క జీవన్ ప్రశ్నించారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో దళితుడిని




ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించారు. ప్రతి దళితుడికి మూడెకరాల భూమి ఇస్తామని చెప్పారు అది అధిలో నే అగిపోయిందన్నారు. ఈ రెండు విషయాలలో ఎందుకు విఫలమయ్యారో ప్రజానీకానికి చెప్పాలని జీవన్ ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎకరానికి పది లక్షలు పలుకుతోందని మూడెకరాల ప్రకారం 30 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దళితబంధులో ఎమ్మెల్యేల సిఫార్స్ ఉంటేనే దళితబంధు వస్తోందని ఇదికూడా కేవలం వందలో ఒకరికి దక్కుతోందని ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. ఇది దళితులకు చేస్తున్న అన్యాయం కాదా అని అన్నారు. జగిత్యాల ప్రజలను వేధిస్తున్న యావర్ రోడ్డు విస్తరణ ఎప్పుడు చేపడతారో జగిత్యాల లో మీ పర్యటనలో ఈ ప్రశ్నలకు బదులివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు బొల్లారపు కళ్యాణ్ బాబు, బాపురావు, శేఖర్, ఓరగంటి హరికృష్ణ, కంటే జశ్వంత్, కార్యదర్శి సిరిగిరి అశోక్, కోశాధికారి చందోలి హరికిరణ్, బాపురావు, గంగన్న, విజయ్, రాజు, నితిన్ దళిత మోర్చా కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

## ఎండపల్లిలో ప్రొ. జయశంకర్, శ్రీకాంతాచారిల విగ్రహాలు నెలకొల్పాలి

**తహసీల్దార్, సర్పంచ్‌లకు విజ్ఞప్తి**

**వెల్గటూర్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి ల విగ్రహాలను ఎండపల్లి మండల



రెవెన్యూ కార్యాలయం సమీపానగల రహదారి మూల మలుపువద్ద నెలకొల్పాలని ఎండపల్లి తహసీల్దార్ ఎం. ఉదయకుమార్, ఎండపల్లి గ్రామ ప్రథమ పౌరుడు మారం జలందర్ రెడ్డి లకు శనివారం విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సీపెల్లి శంకర్, ఉపాధ్యక్షుడు మడప రవిచారి, ప్రధాన కార్యదర్శి మడప మనోహర్, కోశాధికారి నాగసముద్రాల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి ఆవుల జయం తోపాటు మండలం లోని సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వేడెక్కుతున్న తెలుగు రాష్ట్రాల రాజకీయం

తెలంగాణలో ఎన్నికలకు మరో ఏడాది కాలం ఉంది. ఎపిలో మరో ఏడాదిన్నర సమయం ఉంది.అయితే ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో రాజకీయం వేడెక్కింది. గుజరాత్, హిమాచల్‌లో ఎన్నికలు జరిగాయి. మరోదఫా గుజరాత్‌లో సోమవారం ఎన్నిక జరుగనుంది. ఈ ఫలితాల తరవాత తెలంగాణలో బిజెపి దూకుడు పెంచనుంది. ఇప్పటికే కేసులతో ఎదురుదాడికి దిగింది. తెలంగాణ సిట్ వ్యవహారాలకు అనుగుణంగా బిజెపి దూకుడు పెంచడం ఖాయంగా కనిపిస్తోంది. ఎపిలో రాజకీయాలు కేవలం వైసిపి, టిడిపి,జనసేనలా ఉన్నాయి.అక్కడ కాంగ్రెస్ నామమాత్రంగానే ఉంది. బిజెపి కూడా పెద్దగా ప్రభావం చూపేలా లేదు. ఈ క్రమంలో జగన్‌ను ఢీకొనేందుకు అక్కడ పెద్దగా స్కోప్ కనిపించడం లేదు. అయితే టిడిపి మాత్రం దూకుడు ప్రదర్శిస్తోంది. చంద్రబాబును టార్గెట్ చేయడంద్వారా వైసిపి రాజకీయాలను తీవ్రం చేసింది. దీంతో బిజెపి దృష్టంతా ఇప్పుడు తెలంగాణపైనే ఉంది. ఇక్కడ కెసిఆర్‌ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్, బిజెపి,షర్మిల ఉన్నారు. గుడ్డిలో మెల్ల అన్నట్లుగా కమ్యూనిస్టులు ఇప్పుడు కెసిఆర్‌ను వెన్నంటి నడుస్తున్నారు. తాజాగా లిక్కర్ కేసులో సిఎం కెసిఆర్ కూతురుకు సిబిఐ నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే ఇక్కడ ఐటి,ఇడి దాడులు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కవితకు కూడా నోటీసులు అందాయి. ఇప్పటి వరకు ఒక లెక్క..ఇకనుంచి మరో లెక్క అన్నచందంగా బిజెపి దూకుడు పెంచడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్‌కూ, భారతీయ జనతా పార్టీకీ మధ్య నడుస్తున్న రాజకీయ వ్యూహప్రతివ్యూహాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. బిజెపి, మోదీపై యుద్ధం ప్రకటించి, ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసిన కేసీఆర్‌కు, టిఆర్‌ఎస్‌కు గుణ పాఠం చెప్పాలన్న పట్టుదలతో బీజేపీ అగ్ర నాయకత్వం ఉంది. నీ అంతు చూస్తామని బిజెపి రాష్ట్ర నేతలు కూడా కాలు దువ్వుతున్నారు. బండి సంజయ్,ధర్మిపురి అర్వింద్‌లు ఘాటుగానే స్పందిస్తున్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు బూచిని చూపించి సునాయాసంగా విజయాన్ని అందుకున్న కేసీఆర్, ఈసారి షర్మిలను, బిజెపిని చూపి ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంట్‌ను మరోమారు ప్రయోగించే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే



ముందస్తు ఎన్నికల ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ఎపిలో కూడా ఇలాగే ప్రచారం జరుగుతోంది. అయితే ముందస్తు ఎన్నికలకు అవకాశం లేదన్న విషయాన్ని సిఎం కెసిఆర్ ప్రకటించారు. ఎపిలో మాత్రం ఎన్నికలకు సిద్ధం కావాలని టిడిపి అధినేత చంద్రాబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు. ముందస్తు ఎన్నికలకు వెళితే కేంద్ర ఎన్నికల సంఘం సహకరించకపోవచ్చునని, అసెంబ్లీని రద్దు చేస్తే రాష్ట్రపతి పాలన విధించవచ్చునని ప్రచారం కూడా ఉంది. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలకు వెళ్లాలనుకుంటే కేంద్ర ఎన్నికల కమిషన్ సహకరించకుండా సాధారణ ఎన్నికలతో కలిపి నిర్వహిస్తే పరిస్థితి ఏమిటన్న చర్చ కూడా ఉంది. జమిలి ఎన్నికల పాట పాడుతున్న బిజెపి సాధారణ ఎన్నికలతో కలిపి అసెంబ్లీ ఎన్నికలు జరిపితే పరిస్థితి బీజేపీకి అనుకూలంగా ఉంటుందని ఇక్కడి బిజెపి నేతలు కూడా భావిస్తున్నారు. గత ఎన్నికల్లో అసెంబ్లీ ఫలితాలు, లోక్‌సభ ఫలితాలు భిన్నంగా ఉన్న విషయం విదితమే. అసెంబ్లీని రద్దు చేస్తే రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. బిజెపి నేతలు అయితే బహిరంగంగానే హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో అధికారంలోకి రావాలన్న పట్టుదలతో బిజెపి ఉంది. అందుకే అన్ని విధాలుగా కెసిఆర్‌ను టార్గెట్ చేస్తున్నారు. తాజా దాడులు కూడా ఈ కోవలోకే వస్తాయి. కవితకు నోటీసులు, విచారణలతో ఆమెను రాజకీయంగా దెబ్బ తీస్తారు. అలాగే మానసికంగా కూడా వేధిస్తారు. అదే సమయంలో ఇతర పార్టీలకు చెందిన నాయకులను చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి కేంద్రీకరించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉదంతం ఇందులో భాగమే. మర్రి శశిధర్రెడ్డి చేరడం ద్వారా కాంగ్రెస్ ను కూడా దెబ్బతీసారు. రాష్ట్రంలో బీజేపీ బలం పెరుగుతున్నప్పటికీ అధికారంలోకి రావడానికి ఆ బలం సరిపోదు. ప్రజాభిప్రాయం బీజేపీకే అనుకూలంగా ఉందని చాటి చెప్పాలన్న కమలనాథుల లక్ష్యం మునుగోడులో పనిచేయలేదు. మునుగోడు స్థానానికి ఉప ఎన్నిక ద్వారా టిఆర్‌ఎస్ మరోమారు తన బలాన్ని చాటుకోవడం ద్వారా బిజెపిని నిలువరించింది. మునుగోడు ఫలితం కారణంగానే పార్టీలో చేరికలు ఆగిపోయాయి. ఎపిలో రాజధాని గొడవ ఇంకా సద్దు మణగలేదు. సుప్రీం తీర్పు తమకు అనుకూలంగా ఉందని అధికారనేతలు చంకలు గుద్దుకుంటున్నారు. అక్కడ మరీ వ్యక్తిగత దాడులు వల్ల వైసిపి ప్రతిష్ట దెబ్బ తింటోంది. జగన్ నగదు బదిలీలపై సర్వత్రా విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో కాంగ్రెస్ ఎంతగా బలహీనపడితే నష్టం అక్కడ టిడిపికి బలం చేకూరుతుంది. సొంతంగా మెజారిటీ సమకూర్చుకోవడానికి బీజేపీకి ఎపిలో అవకాశాలు లేవు. టిడిపి, జనసేనలతో కలసి పోవడం మినహా మరో మార్గం లేదు. బీజేపీకి అధిఆరం కట్టబెట్టే అవకాశం లేదనే చెప్పాలి. మరోవైపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంచనాలు కూడా తప్పుతున్నాయి. సుదీర్ఘ కాలం అధికారంలో ఉండటానికి ఆయన ఎంచుకున్న నగదు బదిలీ వ్యయహారం బెడిసి కొట్టే పరిస్థితి ఉంది. అక్కడ అభివృద్ది ఆగిపోయింది. చెల్లెమ్మను, తల్లిని తెలంగాణకు పంపి చిద్విలాసంగా ఉన్నారు. ఇక్కడ ఇరాజకీయాల్లో పరోక్షంగా వేలుపెట్టారు. ఇదంతా కెసిఆర్ పసిగట్టలేదని అనుకుంటే పొరపాటే.

సంక్షేమం పేరిట ప్రజలకు డబ్బు పంచుకుంటూ పోతే ఓట్లు గుద్దుతారని, అధికారం సుస్థిరంగా ఉంటుందని జగన్ భావిస్తున్నట్లు ఉన్నారు. ఈ కారణంగానే తాను 30 ఏళ్లు అధికారంలో ఉంటానని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన చెప్పుకొంటున్నారు. సంక్షేమం పేరిట ఈ మూడేళ్లలో లక్షా 65 వేల కోట్ల రూపాయలు పంచిపెట్టిన తనకు కాకుండా జనం ఇంకెవరికైనా ఎందుకు ఓటు వేస్తారని ధీమాగా ఉన్నారు. మొత్తంగా అక్కడా జగన్‌కు పవన్ కళ్యాణ్ గట్టిగానే సవాళు విసురుతున్నారు. చంద్ర బాబు సభలకు కూడా జనం భారీగానే వస్తున్నారు. ఈక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేడి అప్పుడే రాజుకుందని చెప్పాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మృగరాజు నిర్ణయం

అనగనగా ఒక అడవిలో మృగరాజుకి మంత్రిగా ఒక నక్క ఉండేది. ఆ నక్కకు జంబుకము, లంబుకం అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. తమ తండ్రి మంత్రి అవడంతో అవి వేటాడ్డానికి వెళ్లేవి కాదు. మృగరాజు వేటాడి తెచ్చిన ఆహారం ను తినేవి. మంత్రి నక్క పిల్లలను గమనించి, "మీరు ఇక్కడే ఉండి మృగరాజు వేటాడి తెచ్చిన ఆహారంపై ఆధారపడడం సరి కాదు. మీరు కూడా అడవికి వెళ్లి మీ ఆహారాన్ని మీరు సేకరించుకోవాలి."అని చెప్పింది. అంతేకాకుండా"మీరు బయటకు వెళ్లడం వలన లోకం తీరు మీకు అవగాహన అవుతుంది. ప్రమాదాలను ఎదుర్కొనే శక్తి అబ్బుతుంది."అని వారికి అర్థమయ్యేటట్లు చెప్పింది.





కానీ తండ్రి మాటలు అవి వినలేదు. అక్కడే ఉంటూ కాలక్షేపం చేసేవి. నక్క మృగరాజుకు చక్కని సలహాలు ఇవ్వడం వలన, మంత్రి నక్క పట్ల అడవిలోని జీవులకు మంచి భావన ఉండి, చక్కగా గౌరవించేవారు. కానీ జంబుకము, లంబుకము మంత్రి పిల్లల మనే గర్వంతో మృగరాజును కలవడానికి వచ్చిన జంతువులపై దురుసుగా ప్రవర్తించి అజమాయిషి చేసేవి. మంత్రి నక్కకు ఈ సంగతి తెలిసి పిల్లలిద్దరిని పిలిచి"ఇక్కడికి వచ్చిన జంతువులతో మీరు మర్యాదగా నడుచుకోవాలి"అని చెప్పింది. "సరే"అని అనేసి తమ పని తాము చేసేవి.

ఒకరోజు మృగరాజుతో మంత్రి నక్క, తన పిల్లల ప్రవర్తన గురించి చెప్పింది. నేను ఎన్ని మంచి మాటలుచెప్పినా వారి నడవడికలో మార్పు రాలేదని బాధపడింది. మృగరాజు నక్కతో" నీ పిల్లల ప్రవర్తనలో మార్పు తెచ్చే బాధ్యత నాది. కానీ నేను తీసుకునే కఠిన నిర్ణయాలకు నీవు బాధపడ కూడదు. నీ పిల్లల భవిష్యత్తును దఋష్టిలో పెట్టుకొని నీవు వాటిని భరించాలి" అని చెప్పింది. మంత్రి నక్క మృగరాజు తో"నా పిల్లల్లో మార్పు కోసం నేను ఎటువంటి కష్టం పడడానికైనా సిద్ధం"అని ఒప్పుకుంది.

తర్వాత రోజు మృగరాజు లంబుకం, జంబుకములను పిలిపించారు. వాటితో పాటు మంత్రి నక్కను కూడా రమ్మన్నారు. నక్క పిల్లలతో"మీరు మీ తండ్రి మంత్రిగా ఉన్నారనే గర్వంతో నన్ను కలవడానికి వచ్చే వారి పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారు. నా దగ్గరకు వచ్చే జంతువులు మీ దురుసుతనం గురించి చెబుతున్నాయి. మీ ప్రవర్తనకు కారణం మీ తండ్రికి పదవి ఉండటమే. అందుకే ఈరోజు నుంచి మీ తండ్రిని మంత్రి పదవి నుంచి తొలగిస్తున్నాను. ఇక ఇక్కడ మీరు ఒక్క క్షణమైనా ఉండడానికి వీల్లేదు. తక్షణమే మీరు మీ తండ్రి ఈ గుహను విడిచి వెళ్లిపోవాలి"అని ఆజ్ఞ జారీ చేసింది.

మృగరాజు ఆజ్ఞతో జంబుకం, లంబుకం కలవరపడ్డాయి. తమ తండ్రి నక్క వైపు చూశాయి. తండ్రి నక్క"రాజాజ్ఞా పాటించాల్సిందే. ఇక మనము గుహ విడిచి అడవిలో జీవించాలి. నాతో పదండి"అంటూ మృగరాజుకు నమస్కరించి పిల్లలను తీసుకొని నక్క బయలుదేరింది. జంబుకం ,లంబుకంలకు చాలా ఆకలిగా ఉంది. నక్కతో"ఆహారం తిని బయలు దేరుదాం" అని అన్నాయి. "మృగరాజు మాట విన్నారు కదా! ఇక్కడ మనం ఇంకా ఉంటే మృగరాజు కి కోపం వస్తుంది, ఆలస్యం చేయకుండా నడవండి"అంటూ పిల్లలిద్దరినీ తొందర చేసింది.

తమ ప్రవర్తన వలన తమ తండ్రి నక్క మంత్రి పదవి కోల్పోయారని బాధ పడ్డాయి. తండ్రి వెంట అడవిలోకి నడిచాయి. తండ్రి అడవిలో వెళుతుంటే అడవిలోని జంతువులు తండ్రిని గౌరవిస్తూ నమస్కరిస్తున్నాయి. మృగరాజును కలవడానికి వచ్చిన పుడు తాము గర్వంతో అవమానపరిచిన జంతువులు తండ్రిని గౌరవిస్తూ, తాము తినడానికి ఆహార పదార్థాలు ఇచ్చి తమ ఆకలి తీర్చాయి. లంబుకం జంబుకం ఆ జంతువులకు మనస్ఫూర్తిగా క్షమాపణ చెప్పాయి. తండ్రి నక్క పిల్లల ప్రవర్తన గమనించింది. మనసులో ఆనంద పడింది.

అడవిలోనే ఒక స్థావరం ఏర్పాటు చేసుకొని నివసించసాగాయి. లంబుకం జంబుకం అడవిలో ఉన్న జంతువులతో స్నేహంగా మెలుగుతున్నాయి. మంచి చెడు తెలుసుకున్నాయి. వేటకు వెళ్లి తమ ఆహారాన్ని సంపాదించుకోవడమే కాకుండా తండ్రి నక్కకు కూడా ఆహారాన్ని తెచ్చి ఇచ్చేవి. కష్టం సుఖం అన్నీ తెలుసుకున్నాయి. ఎండ వానలకు ఎలా రక్షణ కల్పించుకోవాలో తోటి జంతువులను చూసి నేర్చుకున్నాయి. తండ్రి నక్కతో"తండ్రి! మీరు మంత్రిగా ఉన్నప్పుడు మా ప్రవర్తనతో మిమ్మల్ని చాలా బాధ పెట్టాము. మా వలన మృగరాజు దగ్గర మీకున్న గౌరవం పోయింది. మమ్మల్ని క్షమించండి" అని అన్నాయి.


ఇంతలో మృగరాజు వీళ్లున్న స్థావరానికి వచ్చారు. లంబుకం జంబుకం ప్రవర్తనలో కలిగిన మార్పును తెలుసుకున్నారు. నక్కతో"మంత్రివర్య! ఇక మీరు మరలా మాకు పాలనలో సహకరించాలి. నేటి నుండే మీరు మరలా మంత్రి బాధ్యతలు స్వీకరించాలి"అని అన్నారు. లంబుకం జంబుకం చాలా సంతోషించాయి. అవి తండ్రితో"నాన్నగారు! మీరు మృగరాజు సేవలో తరించండి. మేము ఇక్కడే ఉండి చక్కగా జీవిస్తాం"అని చెప్పాయి. మృగరాజుకు, నక్కకు లంబుకం జంబుకం మాటలు చాలా ఆనందం కలిగించాయి. నక్క మృగరాజు వైపు కఋతజ్ఞతా భావంతో ఆనందంగా చూసింది.

– మొర్రి గోపి
కవిటి, శ్రీకాకుళం జిల్లా
8897882202

## సార్వత్రిక విశ్వవిద్యాలయ పితామహుడు గడ్డం రాంరెడ్డి

### డిసెంబర్ 4... విద్యారంగ సంస్కర్త రాంరెడ్డి జయంతి

మారుమూల పల్లెలో జన్మించి, అంచెలంచలుగా పైకి ఎదుగుతూ, ఉన్నత చదువులు చదివి, విదేశాలలో విద్యనభ్యసించి, విద్యారంగంలో వినూత్న, విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టిన మేధావి ప్రొఫెసర్ గడ్డం రాంరెడ్డి. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గా, వైస్ ఛాన్సలర్ గా, బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రథమ వైస్ ఛాన్సలర్ గా, ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, భారత



సమాజ విజ్ఞాన పరిశోధనా మండలి దక్షిణ ప్రాంతీయ కేంద్ర వ్యవస్థాపక డైరెక్టర్‌గా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ గా తన మేధో సంపత్తిని ధారబోసిన మహనీయుడు ఆయన. దూరవిద్య ప్రముఖులు, సమాజ శాస్త్ర విజ్ఞానంలో మేటి వ్యక్తి, సార్వత్రిక విశ్వవిద్యాలయ పితామహుడు" (Father of Open Universities) గా గుర్తింపు పొంది, జి.రాంరెడ్డిగా సుపరిచితులైన గడ్డం రాంరెడ్డి (డిసెంబరు 4, 1929 – జూలై 2, 1995) 1929 డిసెంబరు 4న కరీంనగర్ జిల్లా మైలారం గ్రామంలో జన్మించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజ నీతి శాస్త్రంలో ఎమ్.ఎ. పట్టా పొంది పి.హెచ్.డి. స్వీకరించారు. 1977 వరకు అదే యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. 1977 నుండి 1982 మధ్య కాలంలో వైస్ ఛాన్సలర్‌గా పనిచేశారు. హైదరాబాదులోని భారత సమాజ విజ్ఞాన పరిశోధనా మండలి (Social Sciences Research Council), దక్షిణ ప్రాంతీయ కేంద్రానికి వ్యవస్థాపక డైరెక్టర్ గా సమాజ శాస్త్రంలో పలు ప్రయోగాలు చేసి సఫలీకఋతులైనారు.1980 దశాబ్దంలో దూరవిద్య వైపు దఋష్టి మళ్ళించి, ప్రపంచ ప్రసిద్ధిచెందిన బ్రిటిష్ ఓపెన్ యూనివర్సిటీ గురించి నిశితంగా పరిశీలించి, దూర విద్యపై విశేషాధ్యయనం చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోరిక మేరకు సార్వత్రిక విశ్వవిద్యాలయం మన రాష్ట్రంలో ప్రారంభించే విషయంలో ఒక నివేదిక సమర్పించారు. వెంటనే ప్రభుత్వం ఆమోదించి 1982 లో దేశంలో మొట్టమొదటగా ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఏర్పడింది. దీనికే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయముగా నామకరణం చేశారు. దీనికి మొదటి వైస్ ఛాన్సలర్ గా రాంరెడ్డి నియమితులైనారు. అయన చేస్తున్న కఋషిని గుర్తించిన భారత ప్రభుత్వం 1985లో ప్రారంభించిన ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా ఆయనను నియమించింది. అక్కడ రాంరెడ్డి తన మేథోమథనంతో చేసిన కఋషి అంతర్జాతీయ గుర్తింపు పొందింది. తరువాత 1991లో భారత ప్రభుత్వం రాంరెడ్డిని కొత్త ఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ గా నియమించింది. ప్రపంచంలోని ప్రముఖ సార్వత్రిక విశ్వ విద్యాలయాలను పరిశీలించి సార్వత్రిక వ్యవస్థకు ఒక చక్కని నమూనా తయారుచేసి తొలిసారిగా ఆసియా అభివఋద్ధి బ్యాంకు ఏర్పాటుచేసిన అంతర్జాతీయ సదస్సులో ప్రకటించారు. ఆ నమూనా పలుదేశాలలో సార్వత్రిక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసుకోడానికి తోడ్పడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం తమ మొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయానికి రాంరెడ్డి సలహాదారుగా నియమించు కోవడం విశేషం. ఆంధ్ర ప్రదేశ్‌లోను, భారతదేశంలోను రాంరెడ్డికి కొన్ని విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్ పట్టాలు ప్రదానం చేశాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా విభాగానికి ఆయన పేరు పెట్టారు. రారెడ్డికి 1994లో ప్రతిష్ఠాత్మకమైన శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం ప్రదానం చేశారు. ఒక వ్యక్తి ఉన్నత విద్యను అభ్యసించడం సాధారణం. కానీ దేశంలోని ఎంతో మందికి ఆ విద్యను అభ్యసించే అవకాశం కల్పించడం అసాధారణం.దేశ ఆర్థిక సామాజిక సమగ్రాభివఋద్ధికి విద్య ఒక్కటే మార్గమని నిర్దేశిస్తూ మారుమూల గ్రామాల ప్రజలు సైతం దూర విద్య ద్వా రా విద్యను పొందవచ్చని నిరూపించారు. విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలను తీసుక వచ్చిన రాంరెడ్డి నిరంతర స్ఫూర్తిదాతగా నిలిచారు. స్నేహ పూర్వక పరిపాలన అధ్యక్షునిగా ఉప కులపతులకు ఆదర్శప్రాయులైనారు. ఉన్నత విద్యలో, ప్రధానంగా దూరవిద్యకు ఊతమిచ్చి, నేడు సర్వత్రా దూర విద్య అందుబాటు లోకి రావడానికి కారణభూతులైన దూర విద్య పితామహులు రాంరెడ్డి లండన్ లో జూలై 2, 1995లో మరణించారు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

## ప్రాజెక్టుల పేరుతో అడ్డగోలు దోపిడీ:మర్రి

**హైదరాబాద్,డిసెంబర్3:** సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల పేరుతో అడ్డగోలు దోపిడీకి పాల్పడ్డారని బీజేపీ నేత మర్రిశశిధర్ రెడ్డి ఆరోపించారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందన్నారు. అనేక రంగాల్లో ప్రజలు గోస పడుతున్నారని చెప్పారు. అవసరం లేకపోయినా రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి..ఇష్టానుసారంగా ప్రజాధనాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. లక్షల కోట్లు దోచుకోవడానికే ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. ప్రజాధనాన్ని దోచుకోవడానికే ప్రాజెక్టుల పేరుతో అవినీతికి పాల్పడ్డారని మర్రిశశిధర్ రెడ్డి చెప్పారు.ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వాలని ఎప్పుడైనా కేంద్రాన్ని అడిగారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రాబోది బీజేపీ ప్రభుత్వమే అన్నారు.

## జడ్జిల సంఖ్యతో కేసుల సంఖ్య తగ్గదు

### సాంకేతికంగానే కాదు మానవత్వంతో వ్యవహరించాలి.

(విక్రాంత్, సిరిసిల్ల)

దేశంలో న్యాయం అనేది ఇంకా నేటిబీరకాయలోని నేటి చందంగా తాయారైంది. ఉన్నవారు ఎంత పెద్ద కోర్టుకైనా వెళ్ళి తాము కోరుకొన్న తీర్పులను తెచ్చుకొంటున్నారనే అపవాదు ఉంది. అలాగే సామాన్యులకు సంభందించిన అనేక కేసులు సంవత్సరాలుగా కోర్టు రూమ్లలో ములుగుతున్నాయి. అందుకే భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వై వి చంద్రచూడ్ ఒక సందర్భంలో "కోర్టులలో సభ్యుల సంఖ్య రెండింతలు పెంచడం మాత్రమే పెండింగ్ కేసుల పరిష్కారం కాదని అన్నారు. అంటే వ్యక్తులతో సమస్యలు పూర్తిగా సమసిపోకపోవచ్చు, కానీ వారిలో మనసుంటే పరిష్కారం దొరకకపోదు. ప్రభుత్వ యంత్రాంగం కూడా నడుకు పూర్తిగా సహకరించాలి.

నేటి రోజులలో న్యాయ వ్యవస్థ విధి విధానాలు తలకు మించిన బారంగా మారింది అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ న్యాయ మూర్తుల నియామకం పట్ల ప్రజా ప్రయోజన వ్యాజ్యం విచారణ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మరీ ప్రత్యేకంగా రాష్ట్రాల హైకోర్టు లలో న్యాయ పదవిలో మంచి లాయర్ లను నియమించడం క్లిష్ట తరహాగా మారిందని అన్నారు. రోజురోజుకీ కోర్టులలో పెరుగుతున్న పెండింగ్ కేసుల గుట్టలను, కేవలం జడ్జీ ల సంఖ్య పెంచిన మాత్రాన సమస్య తీరదు. కానీ మంచి న్యాయాదీశులను నియమించడం ద్వారా మాత్రమే సాధ్యం అని వారు అభిప్రాయపడ్డారు .

**పెండింగ్ కేసులు కోర్టులలో పేరుకుపోవడానికి ప్రధాన కారణాలు ఎన్నెన్నో వాటిలో :**

**1. జడ్జీల సంఖ్య తక్కువ మరియు నియామకంలో అలసత్వం:**
దేశంలోని హై కోర్టు లలో కొలీజియం ద్వారా ప్రతిపాదించి ఆమోదించబడిన 1079 మంది లో 680 మంది న్యాయమూర్తులతో మాత్రమే కోర్టులు నడుస్తున్నాయి దాదాపు 399 కాళీలు ఉండడం గమనార్హం.

**2. న్యాయ వ్యవస్థ విధానం :**
సరియైన న్యాయం అందించాలి అనే ఆశయంతో, ఒక కేసుకు సంబంధించి మిక్కిలి ఎక్కువ సార్లు వాయిదాలు ఇవ్వడం, తద్వారా ఆరోపణలు ఎదుర్కుంటున్న వారు ఈ విషయాన్నే పట్టుకుని "తప్పించుకు తిరుగు వాడు ధన్యుడు సుమతీ" అనే చందంగా ప్రయోజనం పొందడం వల్ల బాధితులకు కోర్టులపై నమ్మకం సన్నగిల్లుతుంది. దాదాపు జూలై 2020 వరకు 14 హైకోర్టు లో కలిపి 59,57,454 పెండింగ్ కేసులు ఉన్నాయి. అంటే సమస్య తీవ్రత అర్దం చేసుకునేలా కూడా లేదు.

**3. జడ్జీల గైర్హాజరు :**
పని ఒత్తిడిని అధిగమించడానికి కుటుంబ సభ్యులతో గడపడానికి తరుచూ జడ్జీలు కూడా సెలవులు పొందినప్పటికీ, లెక్కకు మిక్కిలి శాతం గైర్హాజరు కూడా ఒక విధమైన లోపం కు కారణం.

**4. అరకొర వసతులు :**
అడ్వకెట్లకు కనీస వసతులు అయినా లైబ్రరీ, మహిళా అడ్వకేట్ లకు శౌచాలయాల కొరత, ఆహార, త్రాగునీరు లాంటి వసతుల లేమీ వంటివి కూడా లేకుండా దాదాపు అన్ని స్థాయి కోర్టులు ఉంటున్నాయి.



5. చట్టపరమైన విద్యా విధాన కొరత :
ప్రస్తుతం ఉన్న విద్య విధానం సమర్థవంతమైన వృత్తి పరమైన లాయర్ లను అందివ్వడం లో వెనుకబడుతుందనడంలో సంశయం లేదు. నేటి కొంత మంది లాయర్ లు కేసుల వాదనల తాలూకా పరిజ్ఞానం తొందరగా, స్పష్టంగా గ్రహించక ఈ వారి ఆలస్యం మరికొంత అనర్థాలకు కారణాలుగా నిలుస్తున్నాయి. ఇటీవల పాట్నా హైకోర్ట్ లో నాయమూర్తి అడిగినా కొన్నిప్రశ్నలకు అడ్వకేట్ ఇచ్చిన సమాధానాలతో కోర్టు హాల్ నవ్వులతో నిండిపోయింది. అంటే ఇది న్యాయ భాష పట్ల ఆయనకు ఉన్న పరిజ్ఞానాన్ని తెలుపుతుంది. చివరికి ఆయన విద్యార్థతలను కూడా ప్రశ్నిచే పరిస్థితి వచ్చింది.

ఈ విషయాలను కూడా ఊటంకిస్తు 2003సం.లో జస్టిస్ మలిమత్ కమిటీ తన నివేదికను విడుదల చేసింది. అందులో ప్రధానంగా జనాభా పెరుగుదల, అసంబద్ధ చట్ట నిర్మాణాలు, ఒకే సమస్య ఐతే, పలు కేసుల నమోదు, పాత కేసుల పరిష్కారం కై శ్రద్ద లేముల గురించి బలంగా వివరించారు. దాదాపు 20 యేళ్ళు గడిచినా, యిప్పటికినీ చెప్పుకోదగ్గ మార్పు లేకపోవడము శోచనీయం.

**త్వరితగతిన న్యాయ వ్యవస్థ విధానం బాగుపడాలంటే పలు చర్యలు తీసుకోవాలని ఈ కమిటీ సూచించింది. అందులో ముఖ్యంగా :**

1. సత్వరమే ఆర్థికంగా మరియు కార్యనిర్వహణ విష యాలలో స్వయం ప్రతిపత్తి కలిగిన నేషనల్ జ్యుడీషియల్ ఇమౌలికావసతుల సంస్థను ఏర్పాటు చేసి, ట్రయల్ కోర్టు లను అభివృద్ధి పరచాలి.
2. వీటి పనులను రాష్ట్ర స్థాయిలలో ఒక ప్రత్యేకమైన, స్వతంత్ర నిపుణుల పర్యవేక్షణలో జరిగేలా, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి.
3. జడ్జీల నియామకాలలో పారదర్శకత, సత్వర వేగం కలిపిస్తూ సంస్కరణలు చేపట్టాలి.
4. దేశ స్థాయిలో అఖిలా భారత న్యాయ సేవ సంస్థను ఏర్పాటు చేయాలి. తద్వారా నిపుణతతో కూడిన న్యాయాదీశులు రావడం జరు,గుతుంది.
5. ప్రత్యామ్నాయ వివాద పరిష్కార మార్గాలను పెంపొందించాలి. (కోర్టు అవతలే సెటిల్మెంట్)
6. న్యాయం అందించడంలో టెక్నాలజీని అంది పుచ్చుకొని, తగు రీతిలో మలుచుకుని కేసుల గుట్ట పరిష్కార మార్గం ఆవిష్కరించాలి.
7. సమాజంలో పరిణామం చెందుతున్న పరిస్థితులకు అనుగుణంగా, న్యాయవిద్యా వ్యవస్థలో సంస్క రణ జరగాలి.

న్యాయం అందించడం ఎలా ఉన్నా, న్యాయం జరిగిం దనే సంతృప్తి ప్రజలలో కలిగేలా, న్యాయపరమైన చర్యలు త్వరిత గతిన చేపట్టాలి. ఉన్నవారికే కాదు, సామాన్యులకు సత్వర న్యాయం అందేలా కింది కోర్టులలో వేగవంతంగా పనిజరిగేలా చూడాలి.

# దర్శకుడు సుకుమార్‌కు జీవితాంతం రుణపడి ఉంటా

## సినీ నటులు జగదీష్ ప్రతాప్

(రామ కిష్టయ్య సంగన భట్ల)

సినీ నటునిగా తనకు అనూహ్య రీతిలో అవకాశం కల్పించి నటునిగా తనకు గుర్తింపు తెచ్చిన సినీ దర్శకులు సుకుమార్ చేయూత మరిచి పోలేని దని ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానని సినీ నటులు పుష్ప ఫేం జగదష్ ప్రతాప్ అన్నారు. శుక్రవారం ధర్మపురి క్షేత్రాన్ని సందర్శించి, ప్రధానాలయాలలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న అనంతరం ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. తెలంగాణలోని జయశంకర్ భూపాల్ పల్లె జిల్లా, చిన్న కొడిపాకలో చంద్రమౌళి లలిత లకు 1993 జనవరి 18న జన్మించిన తనకు కళల పట్ల బాల్యం నుండి అభిరుచి ఉన్న దన్నారు. తన తండ్రి చంద్రమౌళి పోస్టల్ శాఖలో విధులు నిర్వర్తించే వారని, ఆయన కళాకారులు, గాయకులని, వీధి నాటకాల్లో నటించారని తెలిపారు. ఆయన ప్రభావం తనపై ఉందని, తానూ కవిత్వం రాస్తూ, పాటలు పాడడం చేస్తుండే వాడినన్నారు. దర్శకులు శశి రోహిత్ ద్వారా వెబ్



సీరీస్ లో నటించానని, అలా సినీ దర్శకులు సుకుమార్ దఅష్టిలో పాడడం జరిగిందన్నారు. ఎలాంటి సినీ నటనానుభవం లేని సినీ రంగానికి కొత్త వాడ నైన తనకు భారీ బడ్జెట్ చిత్రం పుష్ప సినిమాలో అల్లు అర్జున్ అలియాస్ బన్నీ పక్కన "కేశవ" పాత్రలో నటించే అవకాశం కల్పించడం తన పురాకఅత సుకఅత ఫలితమే అన్నారు. అందుకే తనకు కెరీర్ గైడెన్స్ చేసిన సుకుమార్ కు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు.

పుష్ప, పలాస, మల్లేశం, జార్జి రెడ్డి, నిరుద్యోగ నటులు, గాడ్స్ ఆఫ్ ధర్మపురి, కొత్త పోరడు తదితర వెబ్ సీరీస్, చిత్రాలలో నటించానని, అతి త్వరలో పుష్ప 2 షూటింగ్ ప్రారంభం కానున్నదని వివరించారు. ఇటీవలే మిత్ర మేకర్స్ ద్వారా ఒక చిత్రంలో హీరో పాత్రలో నటించి, షూటింగ్ పూర్తి చేసుకున్నానని తెలిపారు. ధర్మపురి, కొండగట్టు తదితర క్షేత్రాలపై డాక్యుమెంటరీలు తీయించాలనే ఆలోచన ఉందన్నారు. ధర్మపురి క్షేత్ర, దేవస్థాన సందర్శనం మర్చి పోలేని అనుభూతి మిగిల్చిందని, పుష్ప 2 విడుదల తర్వాత మళ్ళీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం చేసుకుంటానని వివరించారు.



# అమరవీరుడు శ్రీకాంతాచారికి నివాళులు

**రాయికల్ డిసెంబర్, 03 (ప్రజా మంటలు):** తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని పట్టణ స్వర్ణకార సంఘ భవనంలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించి, శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షుడు సంజీవ చారి పట్టణ అధ్యక్షుడు దురిశెట్టి రంగయ్య కార్యదర్శి వెగ్యారపు ఆంజనేయులు పొలాస సింహాచారి సింహరాజు సత్యం ప్రవీణ్ మండలోజు శ్రీను,పాల్గొన్నార. సాయంత్రం క్రొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఇందులో భాజపా నాయకులు కుంబోజి రవి, కడార్ల శ్రీనివాస్, సామల సతీష్, అల్లె నర్సయ్య,కునారపు భూమేష్, బన్న సంజీవ్,సింగని సతీష్, బీజేవైఎం నాయకులు గుడికందుల ప్రదీప్, శ్రీ గద్దె సుమన్, కట్కామ్ కిషోర్, కొత్తపల్లి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి నుండి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి అందుకున్న మానస హై స్కూల్ విద్యార్థిని పొట్టవత్తిని దుర్గ

# విద్యార్థుల ప్రతిభకు మెచ్చి తన పెన్ను ఇచ్చిన విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి

**మహాదేవపూర్ డిసెంబర్03 (ప్రజా మంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి హై స్కూల్ లో



నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో మహాదేవపూర్ ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్ నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రాజెక్ట్ నమూనాల ప్రదర్శనలో విద్యార్థులు కనబరిచిన ప్రతిభా పాటవాలకు ఫిదా అయ్యారు. ప్రదర్శన బృందంలోని ఒక్క విద్యార్థిని ప్రాజెక్ట్ వర్క్ ను ఇతరులకు అర్థం అయ్యేలా చాలా చక్కగా ప్రజెంట్ చేయడాన్ని మెచ్చుకొని తన చేతిలో ఉన్న విలువైన పెన్నును బహుమతిగా విద్యార్థినికి అందజేశారు. విద్యార్థులకు గైడ్ గా వ్యవహరిస్తున్న మడక మధు ను వివరాలుఅడిగి తెలుసుకుని పాఠశాల పనితీరును అభినందించారు.

# రాహుల యాత్రలో కంప్యూటర్ బాబా

## విమర్శలు గుప్పించిన బిజెపి

## తిప్పికొట్టిన కాంగ్రెస్ నేతలు

**భోపాల్,డిసెంబర్3:** మధ్యప్రదేశ్‌లో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో వివాదాస్పద స్వయం ప్రకటిత దేవుడైన నామ్‌దేవ్ దాస్ త్యాగీ అకా పాల్గొన్నారు. దీంతో బిజెపి విమర్శలు గుప్పించింది. ఆయననే కంప్యూటర్ బాబాగా పిలుస్తుంటారు. శనివారం ఉదయం అగర్-మాల్వా జిల్లాలోని మహుదియా గ్రామంలో త్యాగి రాహుల్ గాంధీతో యాత్రలో నడిచారు. జోడో యాత్రలో పాల్గొన్న ఆయన.. రాహుల్‌తో చాలా విషయాల గురించి మాట్లాడారు. జై శ్రీరామ్ అనకుండా జై సియారామ్ అనేలా బీజేపీ వారిపై ఒత్తిడి తేవాలని తనకు ఈ బాబాయే చెప్పినట్లు రాహుల్ వెల్లడించారు.ఓ ఆక్రమణ కేసులో అరెస్ట్ అయిన ఈ బాబా.. రాహుల్ గాంధీ జోడో యాత్రలో పాల్గొనడంపై బీజేపీ తీవ్రంగా విమర్శించింది. ఇండోర్ సమీపంలోని తన ఆశ్రమంలో అక్రమంగా నిర్మించారని ఆరోపిస్తున్న భవనాన్ని కూల్చివేత సందర్భంగా పంచాయతీ సిబ్బంది పట్ల అసభ్యంగా ప్రవర్తించారని ఈయనపై రెండేండ్ల క్రితం కేసు నమోదు కావడంతో పోలీసులు అరెస్ట్ చేశారు. రాహుల్ జోడో యాత్రలో కంప్యూటర్ బాబా పాల్గొనడంపై ఇటీవలే కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన నరేంద్ర సలూజా తీవ్రంగా విమర్శించారు. మొన్న కన్హయ్యకుమార్.. నిన్న స్వర భాస్కర్.. ఇవాళ కంప్యూటర్ బాబా.. వీళ్లంతా జోడో యాత్రలో పాల్గొంటున్నారంటే ఇది ఎలాంటి జోడో యాత్రనో అర్థం చేసుకోవచ్చునన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన కేసులో నిందితుడిగా ఉన్నారని, ఇవే ఆరోపణలపై జైలుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఇలాంటి వ్యక్తి రాహుల్‌తో కలిసి జోడో యాత్రలో ఎలా నడుస్తాడని ప్రశ్నించాడు. బీజేపీ విమర్శలపై కాంగ్రెస్ మాజీ మంత్రి రాజ్‌కుమార్ పటేల్ స్పందించారు. భారత్ జోడో యాత్రలో పలువురు సీర్లు, మత పెద్దలు భాగమవుతున్నారని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యాత్రలో పాల్గొనడానికి ప్రతి ఒక్కరినీ స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# తెలంగాణలో నేటికీ దారుణ పరిస్థితులు

## రాష్ట్రం ఏర్పడ్డా నెరవేరని యువత ఆకాంక్షలు

## ఉద్యాగాలు దొరక్క ఆందోళనలో విద్యావంతులు

## శ్రీకాంతాచారి వర్ధంతి సభలో మేధావుల ఆందోళన

**హైదరాబాద్,డిసెంబర్3(ప్రజామంటలు):** ప్రత్యేక తెలంగాణలోనూ ఇంకా దారుణ పరిస్థితితులే ఉన్నాయని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రం ఏర్పడ్డా ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. యువత తీవ్ర నిరాశా నిస్పృహల్లో ఉందన్నారు. తెలంగాణ ఉద్యమసమయంలో ఉన్న పరిస్థితులే ఇప్పుడు ఉన్నాయని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఓయూలో జరిగిన శ్రీకాంతాచారి వర్ధంతి సభలో ఆయన పాల్గొన్నారు. ఉద్యమపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ యువత విశ్వాసం.. విషాదంగా మారిందని చెప్పారు. రాష్ట్రంలో పోలీసుల నిర్బంధాలు కొనసాగడం సరికాదన్నారు. మునుగోడులో కేసీఆర్, కేటీఆర్ ప్రచారం చేసిన 10వేల ఓట్లతో మాత్రమే గెలిచారని హరగోపాల్ విమర్శించారు. రెండు సార్లు గెలిపించిన యువతే.. ఇప్పుడు కేసీఆర్‌కు వ్యతిరేకంగా మారారన్నారు. పరిశ్రమలు వస్తున్నాయని చెబుతున్నారని.. కానీ ఉద్యోగాల కల్పన ఎందుకు పెరగడం లేదన్నారు. ప్రజలు కన్ఫూజన్ లో ఉన్నారని..రాహుల్ గాంధీని కలిసిన సమయంలో అన్నారని వివరించారు. తెలంగాణ యువత విశ్వాసం.. విషాదంగా మారిందని చెప్పారు. రాష్ట్రంలో పోలీసుల నిర్బంధాలు కొనసాగడం సరికాదన్నారు. ఉద్యోగాల భర్తీలో తెలంగాణ రాష్ట్రం చాలా వెనుకబడిందని పీఎల్ విశ్వేశ్వర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత చదువుల చదివిన చాలామంది ఉద్యోగాలు లేక.. వారి వయస్సు దాటిపోతోందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పీహెచ్ డీలు చేసినా ఉద్యోగాలు రావడం లేదన్నారు. లైబ్రరీల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతూ కాలం గడుపుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరి వల్లే తెలంగాణ రాష్ట్రం రాలేదన్నారు. విద్యార్థులు ముందుండి ఉద్యమం చేసి, ప్రాణాలు అర్పిస్తేనే ప్రత్యేక రాష్ట్రం వచ్చిందన్నారు. ఇకపోతే 8 ఏళ్ళైనా అమరవీరుల స్మృతి చిహ్నం పూర్తికాలేదని టీజేఎస్ ప్రెసిడెంట్ కోదండరాం ఆరోపించారు. కానీ సచివాలయం పనులు జోరుగా నడుస్తున్నాయన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత అనుకుంది. కానీ ఉద్యోగాల భర్తీ కావడం లేదని చెప్పారు. పుస్తకాలతో విద్యార్థులు కుస్తీలు పడ్తున్నారన్న కోదండరాం... రాష్ట్రం వచ్చాక ఉద్యోగాలు రాక మళ్లీ నిరుద్యోగులు చనిపోతున్నారని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీలో చదువుకున్న ఓ యువకుడు



ఉద్యోగం రాక ఐస్ క్రీమ్ అమ్ముకుంటుండన్నారు. చాలామంది యువత ఉపాధి హామీ పనులకు, కూలీ పనులకు పోతున్నరని చెప్పారు. చదువుకున్న విద్యార్థులు నౌకరి రాక ఇంటికి పోతలేరన్నారు. ఇంటికి పోతే ఇజ్జత్ పోతదని భయపడ్తున్నారని చెప్పారు. 8ఏళ్లుగా నిరుద్యోగులు ఉద్యోగం రాక ఇతర పనులకు పోతున్నారన్న ఆయన... దీని ద్వారా ఉద్యోగం కోసం ఆశించే వారి సంఖ్య తగ్గిందని, దీన్నే సర్కార్ చూపిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితి నెలకొందని కోదండరాం అన్నారు. బతుకు దెరువు కోసం కాదని, సామాజిక మార్పుకోసం ఉద్యోగం అవసరమని చెప్పారు. రాష్ట్రంలో ఖాళీగావున్న 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి లెక్కచూపడం సరికాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణా వచ్చాక ఉద్యోగాలభర్తీలో అవకతవకలు జరుగుతున్నాయన్న ఆయన.. ఎగ్జామ్ పేపర్లో ప్రతీ సారి తప్పులు దొర్లుతున్నాయని చెప్పారు.

గ్రూప్ -1 లో పోలీస్ ఉద్యోగాల భర్తీలో తప్పులిచ్చారని, టీఎస్పీఎస్సీలో తప్పులు దొర్లకుండా పేపర్ తయారుచేయడానికి తాను తన పెన్షన్ డబ్బులనుండి రూ.10వేలు ఇస్తానని స్పష్టం చేశారు. 8ఏళ్లుగా 50-60 వేల ఉద్యోగాల భర్తీ చేశారన్న కోదండరాం... ప్రైవేట్ కంపెనీల్లో లోకల్ యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# రాజకీయాలు చేయడం కాదు.. సమస్యలపై మాట్లాడాలి

## విభజన సమస్యలపై కేంద్రాన్ని, ఎపిని నిలదీయాలి

## షర్మిలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బహిరంగ లేఖ

**వరంగల్,డిసెంబర్3:** రాజకీయ పార్టీ పెట్టుకుని తిరుగుతున్న షర్మిల విభజన సమస్యలపై కేంద్రాన్ని నిలదీయాలని టీఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కు బహిరంగ లేఖ



రాశారు. అందులో ఆమెకు కొన్ని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన విభజన హామీలలో ఇప్పటివరకు అమలుకు నోచుకొని అంశాలపై షర్మిల వైఖరి ఏంటో స్పష్టం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనతికాలంలోనే కృష్ణా, గోదావరి నదులపై నిర్మించుకున్న ప్రాజెక్ట్ లపై ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలుపుతూ రాసిన లేఖ పట్ల షర్మిల తన వైఖరి చెప్పాలన్నారు. ముంపు పేరుతో పోలవరం ఏడు మండలాలు ఏపీలో కలుపుకోవడంతో పాటు పీలేరు జలవిద్యుత్ కేంద్రం విషయంలో కేంద్రం, ఆం÷-రప్రదేశ్ ప్రభుత్వం ఒక్కటై తెలంగాణను మోసం చేసాయని.. దీనిపై షర్మిల వైఖరి తెలియజేయాలని ప్రశ్నించారు. కేంద్ర జలశక్తి మంత్రి తెలంగాణ రైతుల కోసం నిర్మిస్తున్న ప్రాజెక్టులపై ఆంక్షలు విధించారు. దానికి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి లేఖకు స్పందిస్తూ ఆంక్షలు విధించారని.. ఇటీవల షర్మిలకు మద్దతు ప్రకటించిన బండి సంజయ్ కూడా లేఖ రాసారు. ఈ ఇద్దరి లేఖల పట్ల తెలంగాణకు చేస్తున్న అన్యాయం పట్ల షర్మిల వైఖరి తెలియజేయాలన్నారు. ఆంక్షలతో వరంగల్, ఖమ్మం జిల్లాలతో పాటు దేవాదుల, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. ఏపీ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతో అనేక పథకాల గ్రాంట్లకు కేటాయించవలసిన 40 వేల కోట్ల రూపాయల కోత విధించిందని దీనిపై సరైన సమాధానం చెప్పాలన్నారు. విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలను బ్లాక్ మెయిల్ చేస్తే ఆ బ్లాక్ మెయిల్ కు తలొగ్గి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మోటర్లకు మీటర్లు బిగించలేదా ?దాన్ని సమర్థిస్తున్నారా..? వ్యతిరేకిస్తున్నారా...? అని ప్రశ్నించారు. తన ప్రాణం ఉన్నంత వరకు రైతుల మోటర్లకు మీటర్లు పెట్టమని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. రైతుల పక్షాన నిలబడిన నేతను విమర్శిస్తూ.. రైతులకు అన్యాయం చేసేందుకు సిద్ధమైన వారిపై విమర్శలు చేయకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో స్పష్టం చేయాలన్నారు. ఏపీ, తెలంగాణ మధ్య పెండింగ్ లో ఉన్న సమస్యలు.. రెండు రాష్ట్రాల వాటాలపై కొర్రీలు పెడుతుంటే ఏపీ ప్రభుత్వాన్ని నిలదీయగలరా? అని పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు.

# బ్లడ్ బ్యాంక్‌ను దర్శించిన బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్

## గ్యారేత్ విన్ ఓవెన్‌తో కలసి రక్తదానం చేసిన చిరు

హైదరాబాద్,డిసెంబర్3: బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారేత్ విన్ ఓవెన్..జూబ్లీహిల్స్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా గ్యారేత్ రక్తదానం చేశారు. ఆయనతో పాటు మెగాస్టార్ చిరంజీవి కూడా రక్తదానం చేశారు. గ్యారేత్ తమ బ్లడ్ బ్యాంకును విజిట్ చేసి.. రక్తదానం



చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని చిరంజీవి అన్నారు. తనకు ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2022 అవార్డు వచ్చినప్పుడు కూడా గ్యారేత్ విష్ చేశారని చిరంజీవి గుర్తు చేశారు. 25 సార్లకంటే ఎక్కువ బ్లడ్ డొనేట్ చేసిన వారికి గతంలో ఏడు లక్షల విలువగల జీవిత బీమా కార్డులు అందించామని.. ఇప్పుడు మరో1500ల మందికి జీవిత బీమా కార్డులు అందిస్తున్నామని చెప్పారు. అత్యవసర సమయంలో బ్లడ్ దొరక్క చాలా మంది చనిపోతున్నారని చిరు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తమ దూరపు బంధువు కూడా బ్లడ్ దొరక్క చనిపోయారని, అందుకే బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేశానని..తన వంతు సహాయం అందిస్తున్నానని చెప్పారు. హైదరాబాద్ లోనే కాకుండా దేశ వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లోనూ బ్లడ్ బ్యాంకు విస్తరించాలని ఉన్నా.. చేయలేకపోతున్నానని అన్నారు. బ్లడ్ బ్యాంక్ సేవలు అందించడం అంత ఈజీ కాదన్నారు. తన అభిమానులు చాలా ప్రాంతాల్లోనూ బ్లడ్ బ్యాంక్స్ ఏర్పాటు చేస్తున్నారంటూ చిరు ఆనందం వ్యక్తం చేశారు.గ్యారేత్ మాట్లాడుతూ..'ప్రజల గురించి ఆలోచించే వాళ్ళు చాలా తక్కువ మంది ఉంటారు. అందులో చిరంజీవి ఒకరు. ఆయన చేస్తున్న సేవలకు నా అభినందనలు' అన్నారు.

# కెసిఆర్‌కు డాటర్ స్ట్రోక్

## స్కాముల్లో ఇరుక్కోవడంపై అద్దంకి కామెంట్స్

**హైదరాబాద్,డిసెంబర్3:** అధికారంలో ఉన్న నేతలకు సన్ స్ట్రోక్, డాటర్ స్ట్రోక్ కామన్ అని కాంగ్రెస్ సీనియర్ నేత అద్దంకి దయాకర్ అన్నారు. లిక్కర్ కేసులో కవిత ఇరుక్కోవడం వల్ల కేసీఆర్ కు డాటర్ స్ట్రోక్ వచ్చిందనాలని, గతంలో కరుణానిధి తన కుమార్తె కనిమొళి వల్ల డాటర్ స్ట్రోక్ కు గురయ్యారని చెప్పారు. నాయకుల పిల్లలు ఎప్పుడు ఆర్థిక వనరుల వైపే ఆలోచిస్తారన్నారు. తమ పార్టీలో రాహుల్, ప్రియాంక గాంధీ.. సోనియా, రాజీవ్ గాంధీ పిల్లలన్న ఆయన.. రాహుల్ గాంధీ ఫ్లయిట్ ఖర్చులు కూడా పార్టీ భరించాల్సి వస్తోందని చెప్పారు. సోనియా ఇంటి అడ్రస్ అంటే 10 జన్ పథ్ అని, తమ పార్టీ అందరికీ ఆదర్శంగా ఉంటుందని స్పష్టం చేశారు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రుల కుటుంబాలు స్కామ్ లల్లో ఇరుకుంటున్నాయన్నారు. నేతలు, వారి కుటుంబాలు వ్యాపారాలు, క్యాసినో కేసుల్లో ఉంటున్నారని అద్దంకి దయాకర్ చెప్పారు. అమిత్ షాకు కొడుకు జయ్ షా వల్ల సన్ స్ట్రోక్ గా రాబోతుందన్న ఆయన.. వ్యాపారం చేసే కుటుంబాలు రాజకీయాల్లోకి రావడం ద్వారా ఈడీలు, సీబీఐ రైడ్స్ కు గురవుతున్నారన్నారు. సేవా రంగం పక్కన పెట్టి స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి వస్తున్నారని ఆరోపించారు. వ్యాపారాన్ని వ్యాపారంగా.. సేవను సేవగా చూడాలని సూచించారు. అలా చేయకపోవడం వల్లే సన్ స్ట్రోక్ లకు గురవుతున్నారని చెప్పారు. ప్రజా సొమ్మును దోచుకోవడం, దాచుకోవడం కాదన్న ఆయన.. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# పదిలక్షల టన్నుల ధాన్యం అధిక సేకరణ

## మంత్రి గంగుల కమలాకర్ వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్3:** రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సేకరణ సజావుగా కొనసాగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో పౌర సరఫరాల కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా ఇదే రోజుకి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా సేకరించామన్నారు.గత నవంబర్ నెలలో 25.84 మెట్రిక్ టన్నులు సేకరిస్తే, 6734 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 38.06 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. ప్రైవేట్లో సైతం ఎంఎస్పీ కన్నా అధికంగా దర రావడం శుభ పరిణామమన్నారు. డిసెంబర్‌లో ధాన్యం సేకరణ వేగవంతంగా జరుగుతుందని, ప్రభుత్వం అందుకు సంబందించి అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఇప్పటి వరకు రూ. 7837 కోట్లకు గాను రైతులకు రూ. 4780 కోట్లు చెల్లించామన్నారు. ఈ సీజన్‌లో 9.52 లక్షల గన్నీలు వాడగా 9.16లక్షల గన్నీలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే 729 కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తై మూసేసామన్నారు,ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కమిషనర్ వి.అనిల్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షిస్తాం: ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్,డిసెంబర్3:** మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం తిరుమలగిరి తండాలో బాలికపై లైంగిక దాడి, హత్యకు పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షిస్తామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గ్రామ పరిధిలోని కెస్యనాయక్ తండాలో పదవ తరగతి విద్యార్థినిపై కొందరు వ్యక్తులు లైంగిక దాడి, హత్యకు పాల్పడ్డ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాదేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థిని మృతదేహాన్ని సందర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అత్యాచార ఘటన బాధాకరమని , నిందితులు ఎవరైనా సరే శిక్షించాలని పోలీస్ శాఖను ఆదేశించారు.

# ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తా

### మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా 'కృతజ్ఞతలు'

**మెట్ పల్లి డిసెంబర్ 03 (ప్రజామంటలు):** ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, ఏ సమయంలో అయినా సరే ప్రతి పనికి ముందు ఉండి సహాయం అందజేస్తానని సెంట్రల్ ముస్లిం కమిటీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... శుక్రవారం జరిగిన ముస్లిం కమిటీ ఎన్నికలలో తనపై నమ్మకంతో అత్యధికంగా ఓట్లు వేసి తన గెలుపుకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ముస్లిం మైనార్టీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని. ముస్లింల అభివృద్ధి కోసం పోరాటం చేస్తానని తెలిపారు. పెండింగ్ లో ఉన్న షాదిఖానా, ఉర్దూ మీడియం పాఠశాల భవనం నిర్మాణం కోసం, ముస్లిం స్మశాన వాటిక, మసీద్ ల అభివృద్ధి కి ప్రత్యేక నిధుల కోసం పోరాటం చేస్తానని తెలిపారు.



### ఈసారైనా కొత్తకొండ వీరన్నకు

# టెండర్ల విఘ్నములు వీడేనా?

### డిసెంబర్ 5న టెండర్ కం బహిరంగ వేలములు

**భీమదేవరపల్లి డిసెంబర్ 03 (ప్రజామంటలు):** ఎట్టకేలకు పలు వాయిదాల అనంతరం వీరన్న జాతర బహిరంగ వేలములు, టెండర్లు డిసెంబర్ 5 న నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పి కిషన్ రావు తెలిపారు. ఉత్తర తెలంగాణకే తలమాణికం కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా జాతర ప్రారంభం కానుంది. జాతరలో కొబ్బరికాయలు, కొర మీసాలు, గుమ్మడి కాయలు, పుట్నాలు, ప్యాలాలు అమ్ముకోను హక్కులకై వేలం పాటలో పాల్గొనే వారు దరావత్తు సొమ్ము డీడీ రూపంలో గాని, నగదు రూపంలో గానీ చెల్లించాలని, వారి ఆధార్ కార్డ్ తో పాటు బ్యాంక్ చెక్ లను వెంటతీసుకు రావాలని ఈఓ తెలిపారు.



# త్రికూటేశ్వర ఆలయానికి 30 వేల విరాళాన్ని అందించిన జయవర్ధన్ రెడ్డి

**భీమదేవరపల్లి డిసెంబర్ 03 (ప్రజామంటలు):** మండలంలోని ముత్తారం గ్రామంలో అతి ప్రాచీన కాకతీలకట్టడం త్రికూటేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులు



జరుగుతున్నాయి. ఆలయ అభివృద్ధికి తన వంతుగా గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఏనుగు ప్రియాంక - జయవర్ధన్ రెడ్డి దంపతులు 30 వేల ఆర్థిక విరాళాన్ని అందజేశారు. దాతల సహకారంతో ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్డు నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అంతేకాకుండా మహా సరస్వతి ఆలయ నిర్మానానికి పనులు త్వరలో దాతల సహకారంతో ప్రారంభించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

# ప్రభుత్వం కల్పించే హక్కులను 'దివ్యాంగ విద్యార్థులు' వినియోగించుకోవాలి

### ఎంఈఓ వెంకటేశ్వరరావు

**భీమదేవరపల్లి డిసెంబర్ 03 (ప్రజామంటలు):** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రంలో కార్యక్రమాన్ని



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అప్పని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేక విద్య, ఫిజియోథెరపీ సేవలను ఉపయోగించు కోవాలన్నారు. అనంతరం స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ%ా%. సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగ విద్యార్థులకు బడికి తోడు భత్యం, రవాణా భత్యం, ఉచిత పరికరాల పంపిణీ, శస్త్ర చికిత్సల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఐఈఆర్పిలు మర్పాటి శ్రీధర్, రఘుబాబు దివ్యంగ విద్యార్థులకు పరుగు పందెములు, ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి ప్రోత్సహించారు.

# ప్రపంచ దివాంగుల దినోత్సవం

### దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు

**మల్లాపూర్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** మండల విద్యావనరుల కేంద్రం మల్లాపూర్ నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మండలంలోని దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడం జరిగినది ఇట్టి



కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీ వి.భీమయ్య అధ్యక్షతన ముఖ్య అతిథులు ఎంపీపీ కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీ మైదాసు శ్రీనివాస్ , బండి లింగస్వామిగౌడ్, జడ్.పి.హెచ్.ఎస్. మల్లాపూర్ ప్రధానోపాధ్యాయురాలు అనిత ,మండల ఉపాధ్యాయులు, ఎం.ఆర్.సి. సిబ్బంది, భవిత కేంద్ర నిర్వహకులు బి. మల్లేశం మరియు దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాల్గొన్నారు. ఇట్టి కార్య క్రమము నందు దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు దివ్యాంగ విద్యార్థుల స్థితిగతులు, వారియొక్క నిర్వహణ వారికీ ప్రభుత్వం నుండి అందించే సంక్షేమ పథకాలు గురించి వివరించారు.

### క్రిస్మస్ పండుగ నిర్వహణకు

# ప్రతి నియోజకవర్గానికి రూ. 2 లక్షలు

### ప్రతి నియోజకవర్గానికి 1000 గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ

### కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** క్రిస్మస్ పండుగ పురస్కరించు కొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గాని రూ. 2 లక్షలు, 1000 గిఫ్ట్ పాకెట్లు పంపిణీ చేయనునట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. జిల్లాలో క్రిస్మస్ పండుగ నిర్వహణను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ, విందు భోజనం ఏర్పాట్లు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆర్డీవోలు, తాహసిల్దారులు, వివిధ చర్చిల పాస్టర్లతో కోఆర్డినేషన్ కమిటి సమావేశం శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున ప్రతి నియోజకవర్గానికి 1000 గిఫ్ట్ ప్యాకెట్లు అలాగే విందు భోజనాల నిమిత్తము నియోజకవర్గానికి రూ. 2 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్టు పేర్కొన్నారు గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీకి గిఫ్ట్ పాకెట్లు పంపిణికి లబ్ధిదారుల జాబితాను సిద్దం చేయాలని, ఎంపికలో అనాథలు, వితంతు, దివ్యాంగులు కుటుంబాలకు, హెచ్ఐవి ప్రభావితం వ్యక్తులకు, నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిటి సభ్యులు సూచించారు. ఎంపిక చేయుటలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు ప్రతి నియోజకవర్గానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించినట్లు తెలిపారు క్రిస్మస్ వేడుకల కమిటీ విందు నిర్వహణ గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీలలో సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై ముందస్తుగా తాసిల్దార్లు చర్చిల పాస్టర్లతో సమావేశాలు నిర్వహించుకొని ప్రణాళికలను రూపకల్పన చేసుకోవాలని ఆదేశించారు. పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్



ఆకాంక్షించారు క్రిస్మస్ సెలబ్రేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బ్యాంకు ఖాతాను ప్రారంభించి, అకౌంట్ నెంబర్ను సమర్పించాలని కలెక్టర్ కమిటీ సభ్యులకు తెలిపారు. నిధులను నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీలలో ప్రోటోకాల్ ను తప్పక పాటించేలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ పిడి జి. రాంరెడ్డి, జనగామ, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఇస్మాయిల్, వివిధ చర్చిల పాస్టర్లు, తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

### ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించిన విద్యార్థులు

**సికింద్రాబాద్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** నైపుణ్యాలు నేర్చుకుంటే మంచి ఉద్యోగాలు పొందవచ్చని అప్సా టీఎంఎఫ్ స్మార్ట్ శిక్షణా కేంద్రం ఇంచార్జ్ షేఖ్ మౌలా అన్నారు. టెక్ మహీంద్రా ఫౌండేషన్ సహకారంతో అప్సా స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో ముషీరాబాద్ చౌరస్తా




సమీపంలో యాక్సిస్ బ్యాంకు పక్క వీధిలో కొత్తగా ఏర్పాటు చేసిన టెక్ మహీంద్రా స్మార్ట్ ఉపాధి శిక్షణా కేంద్రం గురించి శనివారం విద్యార్థుల బృందం బన్సీలాల్ పేట పలు బస్తీలలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నిరుద్యోగులను కలిశారు. కంప్యూటర్ పరిజ్ఞానం, ఆంగ్లం లో మాట్లాడే నేర్పు, టైపింగ్ లో స్పీడ్, ఇంటర్నెట్ వాడకం గురించి పూర్తి అవగాహన ఉంటేనే ఈ రోజుల్లో మంచి ఉద్యోగం లభిస్తుందని ఆయన అన్నారు. చదువు పూర్తి చేసి ఉద్యోగాలకోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు, ఆర్థిక కారణాల వలన చదువు మధ్యలో ఆపేసిన వారికి తాము ఉచితంగా శిక్షణ ఇస్తామని వారు తెలిపారు. ఆసక్తి ఉన్నవారి పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జ్ షేక్ మౌలా, అప్సా సిబ్బంది మహేందర్, హరిప్రకాష్, జయశ్రీ, విద్య విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆసక్తి గలవారు ఈ నెల 5 లోగా దరఖాస్తు చేసుకోవాలి:**

నిరుద్యోగులకు ఉచితంగా కంప్యూటర్ లో ఎం.ఎస్. ఆఫీస్, కమ్యునికేటివ్ ఇంగ్లిష్, టైపింగ్, ఇంటర్నెట్ లపై మూడు నెలల పాటు శిక్షణా అందిస్తామని, టెక్ మహీంద్రా స్మార్ట్ కేంద్రం ఇంచార్జ్ షేక్ మౌలా తెలిపారు. శిక్షణ పొందిన వారికి నూరు శాతం ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని చెప్పారు. 10వ తరగతి పాసై, ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన వారు,18 నుండి 27 ఏళ్ల మధ్య గల ఆసక్తి ఉన్న నిరుద్యోగులు ఈనెల 5 లోగా ముషీరాబాద్ చౌరస్తా సమీపంలో యాక్సిస్ బ్యాంకు పక్క వీధిలో ఎవర్ గ్రీన్ కమ్యూనిటి హాల్లోని అప్సా, టెక్ మహీంద్ర స్మార్ట్ శిక్షణా కేంద్రానికి నేరుగా రావచ్చని, లేదా సెల్ నెంబర్ 84980 89786 లలో సంప్రదించాలని కోరారు.

### ఎఫ్ ఎల్ ఎన్ పేరిట విద్యా ప్రమాణాలను

# పెంచడానికి చేపడుతున్నకార్యక్రమం

### ప్రభుత్వం తక్షణమే దాన్ని రద్దు చేయాలి

**మల్లాపూర్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ ఎల్ ఎన్ పేరిట విద్యా ప్రమాణాలను పెంచడానికి చేపడుతున్నకార్యక్రమంలో పాఠశాలల క్షేత్రస్థాయి పరిస్థితులను గమనంలోకి తీసుకోకుండా కనీసమైన భౌతిక వసతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని కూడా గమనించకుండా ఏకపక్షంగా దాన్ని అమలు చేయడం ద్వారా ఒకవైపు ఆశించిన ఫలితాలు రావడం లేదు మరొక వైపు ఉపాధ్యాయులంతా కూడా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే దాన్ని రద్దు చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో ప్రతి పాఠశాలకు కనీసం ఐదు ఉపాధ్యాయులు ఉండేలాగా అలాగే భౌతిక సౌకర్యాలు అన్నీ కూడా కల్పించడం ద్వారా మాత్రమే ఈ ఎఫ్ ఎల్ ని విజయవంతం చేసుకోవడం సాధ్యమవుతుందని ప్రభుత్వం గమనించాలి. ముఖ్యంగా గల ప్రాథమిక స్థాయిలో రాష్ట్రంలో ఎనిమిది వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు మరియు సుమారు 7వేలకు పైగా ఇద్దరు ఉపాధ్యాయులచే పాఠశాలలో నిర్వహించబడుతున్నటువంటి దుస్థితి రాష్ట్రంలో ఉంది అలాగే అనేక పాఠశాలలో అనేక ఖాళీలు గత ఏడు ఎనిమిది సంవత్సరాలుగా భర్తీ చేయకపోవడం ద్వారా విద్యా ప్రమాణాలపై దాని ప్రభావం పడుతున్నటువంటి స్థితి ఉంది కాబట్టి రాష్ట్రంలో ఖాళీలుగా ఉన్న సుమారు 24 వేల వివిధ కేటగిరీలకు సంబంధించిన ఉపాధ్యాయుల పోస్టును భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిటిఎఫ్ డిమాండ్ చేస్తా ఉన్నది గతంలో అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి కూడా అసెంబ్లీ సాక్షిగా హామీలు ఇచ్చి సంవత్సరాలు గడిచిన అమలు చేయకపోవడం చాలా శోచనీయం ప్రస్తుత ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఏమాత్రం శ్రద్ధ గాని దాని ప్రాధాన్యత అంశంగా గుర్తించడం కానీ లేదు అనేది స్పష్టంగా మనకు



అర్థం అవుతున్నది కాబట్టి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని తక్షణమే పదోన్నతులు తమ బదిలీల షెడ్యూల్ను విడుదల చేయాలని డిటిఎఫ్ డిమాండ్ చేస్తా ఉంది అలాగే దేశంలో విద్యా ప్రమాణాల స్థాయిలో గమనిస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటినుండి కేటాయిస్తున్న నిధులు తగ్గిస్తూ రావడం చూస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాడు 12 శాతంగా ఉన్న నిధులు ఈనాడు కేవలం ఆరు శాతానికి శాతానికి కుదించిన దుస్థితి మారాలి తక్షణమే రాష్ట్ర వార్షిక బడ్జెట్లో కనీసంగా 20 శాతం నిధులు కేటాయించాలని డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి సమావేశంలో డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘు శంకర్ రెడ్డి, డిటిఎఫ్ అనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రాష్ట్ర కౌన్సిలర్లు దాశెట్టి రవీందర్ రెడ్డి అనిత, మల్లాపూర్ మండల డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి బి. వేణుమాధవ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సాతారం ప్రభుత్వ స్కూల్లో నిర్వహించారు.

### రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన

# జెడ్పి చైర్మన్ డా. సుధీర్ కుమార్

**ఎల్కతుర్తి డిసెంబర్ 03 (ప్రజామంటలు):** హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండలంలో జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక నిధుల నుండి ఇంద్రనగర్ నుండి చింతలపల్లి మీదుగా మడిపల్లి రోడ్డు వరకు సుమారు ఒక మూడు కిలోమీటర్లు అంచనా వ్యయంతో సుమారు 20 లక్షల రూపాయలతో మంజూరైన సాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న మడిపల్లె ఇంద్రనగర్ రోడ్డు పనులు చేయడం పట్ల రెండు గ్రామాల ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి సర్పంచ్ కుడితాడి అనిత రాజు ఎంపీటీసీ బొంకూరి రజిత రవీందర్, ఇందిరానగర్ సర్పంచ్



కడారి రమా ప్రసాద్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, మండల కార్యదర్శి జూపాక జడ్సన్, మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు, నాయకులు బొంకురు భద్రయ్య, అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ అమరవీరుడు

# శ్రీకాంత్ చారి 13 వ వర్ధంతి

**మెట్ పల్లి డిసెంబర్ 03 (ప్రజామంటలు):** తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారి 13 వ వర్ధంతి స్వర్ణకార సంఘ భవనంలో ఆయన ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మౌనం పాటించారు. స్వర్ణకార నాయకులు



మాట్లాడుతూ తెలంగాణ పోరాటానికి ఆయన చేసిన ప్రాణ త్యాగమే ఇదే రోజు తెలంగాణ వచ్చిందని దీనిని తెలంగాణ ప్రతి పౌరుడు ప్రతి ఒక్కరూ శ్రీకాంత్ చారి పోరాటం త్యాగం గుర్తు చేసుకుంటారని తెలంగాణ వచ్చాక వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదరించకపోవడం శోచనీయమని ప్రభుత్వం అన్ని విధాల వారి కుటుంబాన్ని ఆదుకొని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి, ఇల్లెందుల కృష్ణమాచారి, నాంపల్లి శ్రీనివాస్, ఇల్లెందుల మురళి, శ్రీరామ్ ప్రవీణ్, నాంపల్లి రాజేందర్, వంగరి మహేష్ ఇల్లెందుల శ్రీనివాస్, శ్రీపాద సతీష్, బెజ్జాల మురళి, తిరుమల చారి, నాగరాజు, ఆనందు, వెంకటేశ్, సంజీవ్, హరీష్, కృష్ణ, శ్రీధర్ తదితరులు స్వర్ణకార సంఘ కుల బాంధవులు పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ అష్టాదశ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత. వెంట పాల్గొన్న సర్పంచ్ చెరుకు జాన్, ఎంపీటీసీ సునీత లక్ష్మణ్, ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి, నాయకులు సత్తిరెడ్డి నరేశ్ భక్తులు తదితరులు

### ఓటర్ల జాబితా నమోదు, సవరణ

# నిర్వహించిన తహసిల్దార్ మహేశ్వర్

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 03 (ప్రజామంటలు):** స్పెషల్ క్యాంపెన్ డే సందర్భంగా, తహసీల్దార్ కె. మాహేశ్వర్ ఇబ్రహీంపట్నంలో ఉన్న పోలింగ్ బూతులను



సందర్శించి ఓటరు నమోదు, మరణ, వలస, వికాలాంగులు మరియు డబుల్ ఓటర్ల జాబితాను గుర్తించి తగు సవరణలు, మార్పులు చేర్పులు చేయవలసిందిగా బూత్ లెవెల్ ఆఫీసర్లకు అదేశించడమైనది. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ కె.మాహేశ్వర్, గిర్దావార్ సామల్ల రమేష్ స్థానిక బిఎల్ఓ లు పాల్గొన్నారు.


# ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతం

### 497 మందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

**సికింద్రాబాద్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సీ.ఎస్.ఆర్) లో భాగంగా కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సహకారంతో శనివారం రసూల్ పుర కృష్ణనగర్ లోని మైసమ్మగడ్డ కమ్యూనిటీ హాల్ లో ఉచిత వైద్య



శిబిరాన్ని నిర్వహించగా, విశేష స్పందన లభించింది. కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కంపెనీ కార్పొరేట్ అఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ పీసపాటి రవికుమార్ శిబిరం నిర్వహణను పర్యవేక్షించగా జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, వాలంటీర్లు సహాయ, సహకారాలు అందించారు. మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రికి చెందిన గైనాకాలజీ, జనరల్ మెడిసన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, ఫిజియోథెరపీ విభాగాల వైద్య నిపుణులు ఈసందర్భంగా 497 మంది రోగులకు బీపీ, ఈసీజీ,రక్త, షుగర్ పరీక్షలు నిర్వహించి, మందులను అందచేశారు. స్థానిక నాయకులు శిబిరాన్ని సందర్శించి, నిర్వాహకులు కోహెన్స్ లైఫ్ సైన్సెస్, జనహిత సేవాట్రస్ట్ ప్రతినిధులను అభినందించారు.



జనగామ పురపాలక సంఘం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో స్వచ్ఛ సర్వేక్షన్-2023 కార్యక్రమంలో భాగంగా "వేస్ట్ టు ఆర్ట్" అవగాహన కాంపిటేషన్ కార్యక్రమం. మెప్మా ఆర్.పి.ఒ., ఎస్.హెచ్.జి. సభ్యులు వాడి పడేసిన వస్తువులతో తయారు చేసిన అలంకరణ, గృహ ఉపయోగ పరికరాలు ప్రదర్శన. పాల్గొన్న చైర్పర్సన్ పోకల జమున, కమిషనర్ జె. రజిత, మేనేజర్, జి. రాములు, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ మల్లిగారి మధు, మెప్మా పీడీ, టీ.ఎం.సీ., ఏ.డి.ఎం.సీ., సి.ఓ. లు.

### టిఎస్ యూటిఎఫ్ మండల శాఖ

## నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా సోమ మురళీధర్**

**పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి**

**తరిగొప్పుల డిసెంబర్ 03 (ప్రజామంటలు):** సోమ మురళీధర్ అధ్యక్షతన జరిగిన తరిగొప్పుల మండల ఎన్నికలకు ముఖ్య అతిథిగా జనగామ జిల్లా టిఎస్ యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు హాజరైనారు. ఆగయ్య ఎన్నికల అధికారిగా వ్యవరించి నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు సోమ మురళీధర్, ఉపాధ్యక్షులుదయ కృష్ణా రెడ్డి మరియు సుమిత్ర, ప్రధాన కార్యదర్శి ఆవుల అమర్నాథ్, కోశాధికారప భానోత్ రవీందర్ కార్యదర్శులు తేరాల శ్రీధర్, అఖినేపల్లి, హేమలత ను నియమించినారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఏడు సంవత్సరాలుగా పదోన్నతులు లేక ఉపాధ్యాయులే కాకుండా విద్యా వ్యవస్థ నష్టపోతుందన్నారు. 317 జీవో వలన నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





జగిత్యాల అర్బన్ మండల మోతే గ్రామ శివారులో డిసెంబర్ 7న ముఖ్యమంత్రి కేసిఆర్ బహిరంగ సభ సందర్భంగా సభా స్థలాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు తో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్రశేఖర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు



తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామానికి చెందిన కుంభం కొంరయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి జ్ఞాపకార్థం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 130 విద్యార్థులకు భోజనం ప్లేట్లను కుటుంబసభ్యులు కుంభం రమేష్, రాకేష్, ప్రవళిక అందజేశారు. పాల్గొన్న ఉపసర్పంచ్ బాషబోయిన రాజు, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, విక్రమ్ తదితరులు

## నాంపల్లి బీజేపీ ఆఫీస్‌లో మర్రికి సన్మానం

**బీజేపీ నేతగా ఫస్ట్ మీడియా సమావేశంలో శశిధర్ రెడ్డి**

**సికింద్రాబాద్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరిన తర్వాత శనివారం మొదటిసారిగా నాంపల్లి



లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా అమీర్ పేట డివిజన్ బీజేపీ ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్, మోహన్ పటేల్ లు మర్రి శశిధర్ రెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సీనియర్ నాయకులు, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి పార్టీలో చేరికతో సనత్ నగర్ లో పార్టీ బలోపేతం అవుతుందని, రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. టీ.ఆర్.ఎస్. నేతలకు రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.

### ఆహారం, ఆరోగ్యం అనే అంశం లో

## మొదటి బహుమతి సాధించిన మెట్ పల్లి విస్ డమ్

**మెట్ పల్లి డిసెంబర్ 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా సూర్య గ్లోబల్ స్కూల్లో 3 రోజుల పాటు జరిగిన 50 వ జవహర్లల్ నెహ్రు సైన్స్, మాథమాటిక్స్



ఎన్విరాన్మెంట్ ఎక్సిబిషన్ ఫర్ చిల్డ్రన్ 2022 జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థిని యస్. శ్రీనిధి ఆరోగ్యం పరిశుభ్రత అనే థీమ్ యందు ఆహారం, ఆరోగ్యం అనే అంశం లో మొదటి బహుమతి సాధించిందని మెట్ పల్లి విస్ డమ్ స్కూల్ ప్రిన్సిపాల్ రామారావు సంతోషం వ్యక్తం చేశారు.

# ఫుడ్ లైసెన్స్ జారీ మేళాకు విశేష స్పందన

**జగిత్యాల డిసెంబర్ 03 (ప్రజామంటలు)** పట్టణంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ లైసెన్స్ జారీ మేళాలో స్థానిక వర్తకుల తోపాటు పరిసర ప్రాంతాల వర్తకులు కూడా పాల్గొని లైసెన్స్ నేరుగా పొందడం జరిగింది. ఇట్టి మేళాలో జిల్లా ఫుడ్ డెసిగ్నేటరీ ఆఫీసర్ బాపూజీ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారిని అనూష లు పాల్గొని వెను వెంటనే వర్తకులకు ఫుడ్ లైసెన్స్ పై అవగాహన కల్పిస్తూ లైసెన్స్ మంజూరి చేయడం జరిగింది. ఇట్టి లైసెన్స్ మంజూరి చేస్తూ ప్రతి ఒక్క తిను బండారాలు క్రయవిక్రయాలు జరుపుకునే ప్రతి వ్యాపారస్తుడు,హోటల్స్ టిఫిన్ సెంటర్స్ ప్రతి ఒక్కరు ఇట్టి లైసెన్స్ కలిగి ఉండాలని ఇట్టి లైసెన్సు 12 లక్షల లోబడి వార్షిక టర్న్ వర్ ఉన్నట్టయితే 100 రూపాయలు సంవత్సరానికి లైసెన్స్ ఫీజు చెల్లించాలని, ఒకవేళ 12 లక్షలు ఆపైన వార్షిక టర్నోవర్ కలిగిన వారు ఒక సంవత్సరానికి రెండు వేలు చెల్లించాలని తెలుపుతూ లైసెన్స్ పొందిన వారు ప్రతి షాపు ప్రాంగణంలో ఇట్టి లైసెన్స్ అధికారులకు కనబడేలా పొందుపరచాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఫుడ్ డెసిగ్నేటరీ జిల్లా అధికారి బాపూజీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచన విధానం మేరకు ఇలాంటి మేళాలు జిల్లా హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించడం జరుగుతుందని ఇలాంటి హెడ్ క్వార్టర్స్ లో జరిగే కార్యక్రమంలో వ్యాపారస్తులు వచ్చేసి ఈ లైసెన్స్ పొందాలని ఇక్కడ ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లైసెన్సులు మంజూరు చేయడం జరుగుతుందని, ఈ శనివారంతో పాటు మళ్ళీ ఈ డిసెంబర్ మాసము మూడవ శనివారము ఇదేవిధంగా వర్తక సంఘ ప్రాంగణంలో ఈ లైసెన్స్ జారీ మేళా కార్యక్రమం ఉంటుందని ఈ మేళాలో ఇంకను మిగిలిన లైసెన్స్ పొందని వారు ఫుడ్ లైసెన్సులు పొందాలని కోరారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష మాట్లాడుతూ.... నిర్వాహకులు ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, వర్తకులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. ఇట్టి



కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు కమటాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, కోశాధికారి కప్పల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు గుడికందుల మహేష్, సహాయ కార్యదర్శి బోయినపల్లి ప్రశాంత్ రావు తోపాటు చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ సభ్యులు పలువురు వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### బిజెపి ప్రభుత్వం ఈడీలను

# పంపి టిఆర్ఎస్ మంత్రాలను బెదిరిస్తుంది

**ఈడీలకు భయపడే ఈటల బీజేపీలో చేరిండు**

**ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏడీలను తెలంగాణపై కృషి కలుపుతూ పంపి టిఆర్ఎస్ మంత్రాలను బెదిరిస్తున్నారని ఈడీలకు బోడీలకు తాము బెదిరేది లేదని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం హుజరాబాద్ పట్టణంలో ప్రజా దర్బార్ నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనేక మంది నిరుపేదల భూములను ఆక్రమించి, అక్రమ సంపాదనకు పాల్పడిన మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఈడీలకు భయపడే బిజెపి పార్టీలో చేరాడని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఈరోజు షర్మిల, కేఏ పాల్ ఇద్దరు ఒకటేనని.. తెలంగాణలో ఉన్న వారి ఆస్తులు కాపాడుకోవడానికే వారు పాదయాత్ర పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారన్నారు. ధరణి పోర్టల్ గురించి ప్రతిపక్ష నాయకులు చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని, ఎక్కడ కూడా ధరణి పోర్టల్ పై సమస్యలు లేవని శనివారం హుజురాబాద్ పట్టణంలో సందర్శించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకోగా ఒక్క దరఖాస్తు తప్ప ఎలాంటి సమస్యలపై రాలేవన్నారు. ఎక్కువమంది ఇళ్ల కోసమే దరఖాస్తు చేసుకున్నారని, ప్రజలకు ఏమి సమస్యలు వచ్చినా టిఆర్ఎస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి అండగా ఉండి పరిష్కరిస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో కూడుకొని నడుస్తున్నందున చిన్న చిన్న వాటిని మాత్రమే గుర్తించడం జరిగిందని, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వర్తింపజేయడం ప్రతి కార్యకర్త, నాయకుని బాధ్యతగా కృషి చేయాలన్నారు. వాటిలోని సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించడం జరిగిందని,



అందుకే ప్రజా దర్బార్ ను నిర్వహించడం జరిగిందని కౌశిక్ రెడ్డి తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కెసిఆర్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని వచ్చే ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ పార్టీ విజయ బ్యాంకు రోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికా శ్రీనివాస్, తాసిల్దార్ కోమల్ రెడ్డి, కమిషనర్ ఎస్ సమ్మయ్య, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యంరాజు, ప్రతాప మంజుల, మక్కపల్లి కుమార్ యాదవ్, గనిశెట్టి ఉమామహేశ్వర్, తాళ్లపల్లి శ్రీనివాస్ తదితరులతోపాటు బిఎస్ఆర్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమం

**జగిత్యాల డిసెంబర్ 03 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమం జరిగింది. జిల్లా అడిషనల్ కలెక్టర్ మకరంద్, ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి లు జిల్లా విద్యాధికారి డాక్టర్ శ్రీ బి జగన్మోహన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి. శ్రీనివాస్ 3 రోజులకు సంబంధించిన నివేదిక వారికి అందించగా ఇన్స్పైర్ అవార్డు సంబంధించి 53 ప్రదర్శనలు రాగా, అందులో 5 ఉత్తమమైనవిగా గుర్తించారు, సైన్స్ విభాగంలో 180 ప్రదర్శనలు వచ్చాయి ఇందులో 28 ప్రదర్శనలు ఉత్తమ మైనవిగా, ఈ కార్యక్రమంలో మొత్తం 54 స్కూల్లో 4123 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఇక్కడ ఎన్నుకోబడిన ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి పంపిస్తారు. జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పండుగలో మనమందరం సంతోషంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులందరూ ప్రతి విషయంలో పాల్గొనాలి వినూత్నంగా ఆలోచించాలి అబ్దుల్ కలాం చెప్పినటువంటి కలలు కనండి సహకారం చేయండి అని పిలుపునిచ్చారు ఎస్ఎస్‌సి పరీక్షలు దగ్గరకు వస్తున్నాయి. కాబట్టి చక్కగా చదువుకొని మంచి మార్కులు పొందాలని పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ మకరంద మాట్లాడుతూ సైన్స్ అంటే ఏమిటి టెక్నాలజీ అంటే ఏమిటి క్రియేటివి అంటే ఏమిటి అంటే ప్రశ్నలతో విద్యార్థులతో మమేకమై విద్యార్థుల్లో కలిసిపోయి వారితో చర్చించారు. ఏదైనా చేసినప్పుడు ఇది ఎందుకు చేస్తున్నాం ఇలా చేస్తున్నానని ఆలోచించినప్పుడే కొత్త ఆలోచనలు వచ్చే అవకాశం ఏర్పడుతుంది అని పిల్లలకు తెలియజేసినారు. ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ.... మన దగ్గర ఉన్నటువంటి మకరంద ఐఏఎస్ మనకు స్ఫూర్తిదాయకం ఏదైనా సాధించాలని తపన



ఆరాటం దానికి తగ్గ పోరాటం ఉంటే మీరంతా గొప్పవారు అవుతారు పద్ధతి ప్రకారం చదవండి మంచి పౌరులుగా ఎదగండి మీరే మన దేశానికి సంపద ఎదగడానికి పేదరికం అడ్డు కాదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీరందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## దివ్యాంగ పిల్లలు దైవంతో సమానం

చిగురుమామిడి డిసెంబర్ 03 (ప్రజామంటలు): దివ్యాంగ పిల్లలు దైవంతో సమానమని ,వారికి సేవ చేయడం అదృష్టంగా భావించాలని ఎంపిపి కొత్త వినీత,జెడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోగల భవిత కేంద్రంలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. దివ్యాంగ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. తల్లిదండ్రులు దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. అనంతరం దివ్యాంగులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, తహశీల్దార్ ముబిన్ అహ్మద్,ఎంపిడిఓ నర్సయ్య, చిగురుమామిడి, సుందరగిరి పాఠశాల సముదాయాల ప్రధానోపాధ్యాయులు



శోభారాణి, రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు తిరుపతి, సహిత విద్య బోధకులు తిరుపతి,మాధవి, సీఆర్పీలు బెజ్జంకి ఆంజనేయులు, శ్రీమూర్తి శ్రీనివాస్, వెంకటేశం,శ్రీవాణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

తరిగొప్పుల మండల కేంద్రంలో మరియాపురం గ్రామంలో సర్పంచ్ జార్జి రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సిసి రోడ్డు పనులు ప్రారంభించిన అనంతరం మండలలోని కళ్యాణ లక్ష్మికి షాదీ ముబారక్, రైతు భీమా చెక్కులను పంపిణీ



## సెయింట్ ఫ్రాన్సిస్ చర్చిని ప్రారంభించిన మంత్రి

**సికింద్రాబాద్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ లోని న్యూ బోయిగూడ లో ఇటీవల నూతనంగా నిర్మించిన సెయింట్ ఫ్రాన్సిస్



ఎక్సే వియర్ చాపెల్ (చర్చి) ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిని పాదర్ ప్రతాప్ ప్రభువు ప్రార్థన చదివి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో బన్సీలాల్ పేట కార్పొరేటర్ హేమలత, రాజన్, స్మిత్, జయరాజ్, జెరాల్డ్, జోసెప్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడా పోటీలను ప్రారంభించిన

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

**హుజురాబాద్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండలం లోని శాలపల్లి ఇంద్రనగర్ లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల




పాఠశాల వారు నిర్వహించిన క్రీడా పోటీలను ముఖ్య అతిథిగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాలపల్లి - ఇంద్రనగర్ సర్పంచ్ శారద ప్రవీణ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అయ్యప్పలకు అన్నదానం

**భీమదేవరపల్లి డిసెంబర్ 03 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని భీమేశ్వర ఆలయంలో దాతల సహకారంతో గత 13 రోజులుగా అయ్యప్ప



స్వాములకు నిత్యాన్నదానం నిర్వహించడం జరుగుతుంది. శుక్రవారం ముల్కనూర్ గ్రామానికి చెందిన శనిగరం రజిత సదానందముల రెండవ కూతురు శైలజ పుట్టిన రోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం కార్యక్రమానికి విరాళం అందజేసారు. అంతకుముందు ఆలయ అర్చకులు సదాశివశర్మ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి శనిగరం రజిత సదానందం శైలజలను ఆశీర్వదించారు. తర్వాత వారు అన్నదాన కార్యక్రమంలో వారి సేవలను అందించారు.

### పాఠశాల విద్యార్థులకు

## ఉచిత బ్యాంకు ఖాతాల పంపిణీ


**మల్లాపూర్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థిని



విద్యార్థులకు వేంపేట్ కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ శ్వేత ఆధ్వర్యంలో ఉచిత ఖాతాలు తీయడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాల నిమిత్తం జీరో బ్యాలెన్స్ ఖాతాలను ఉచితంగా అందజేస్తున్నామని వారు పేర్కొన్నారు ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయికుమార్, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు, బీసీ సురేందర్, రాజయ్య, ఉపాధ్యాయ బృందం, భాస్కర్, మురళి, రమేష్, సుధాకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## అయ్యప్పల అన్నదానానికి పదివేల విరాళం

**భీమదేవరపల్లి డిసెంబర్ 03 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని భీమేశ్వర ఆలయంలో మండల అయ్యప్ప స్వాములకు నిత్య అన్నప్రాసనకు ముల్కనూర్ గ్రామస్తులు గన్ను క్రిష్ణవేణి - శ్రీనివాస్ పుణ్య దంపతులు



పదివేల విరాళాన్ని అందించారు. వారి మనవరాలు వేదశ్రీ (ఆకినపల్లి ద్రాక్షాయని - మనోజ్ కుమార్తె ) డిసెంబర్ 4 పుట్టినరోజు సందర్భంగా, మనవడు దేవేంద్ర (కమల్ కుమార్- మౌనిక కుమారుడు) డిసెంబర్ 9 పుట్టినరోజు సందర్భంగా తమ వంతు సహాయంగా 10,016/- రూ.లు విరాళము అందజేశారు. వారు ఇరువురు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప స్వాములు దీవించారు.

## మినీ స్టేడియంలో
# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**జగిత్యాల డిసెంబర్ 03 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని వివేకానంద స్వామి



మినీ స్టేడియంలో జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కోరుట్ల, జగిత్యాల శాసనసభ్యులు విద్యాసాగర్ రావు, డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్రశేఖర్ గౌడ్, కలెక్టర్ రవి. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మహేశ్, మనోహర్ రెడ్డి, డిడబ్లుఓ నరేశ్, జిల్లా దివ్యంగుల అధ్యకుడు ప్రవీణ్, రాష్ట్ర దివ్యంగుల మెంబర్ బండి సత్య నారాయణ, ప్రజా ప్రతినిదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క యువతి యువకులు
# ఓటు నమోదు చేసుకోవాలి

**తాహసిల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్**

**చిగురుమామిడి డిసెంబర్ 03 (ప్రజామంటలు):** మండలంలో 17 గ్రామాలకు గాను బూత్ స్థాయిలో ఓటర్ స్పెషల్ డే ను శనివారం నిర్వహించారు. తాహసిల్దార్ మండలంలో చిన్న ముల్కనూర్ ఇందుర్తి గ్రామాలలో పోలింగ్



బూతుల లో ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలించారు అనంతరం అంగన్వాడి వీఆర్ఏలతో బూత్ లెవల్ అధికారులతో తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో అధికారులు శని ఆదివారాలు రెండు రోజులు పాటు పోలింగ్ సెంటర్లలో లేదా గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రతి గ్రామంలో 17 సంవత్సరములు దాటిన యువతి యువకులకు కొత్తగా ఫామ్ 6 ద్వారా ఓటు నమోదు చేయాలని తెలిపారు అలాగే నూతనంగా ఈ మధ్యకాలంలో పెళ్లి చేసుకుని వచ్చిన కొత్త కోడళ్ళకు సైతం ఓటు నమోదు చేయాలన్నారు గ్రామంలో ఒక బూతు నుండి మరొక బూతుకు మార్చాలన్న ఏదైనా సవరణ ఉంటే ఫామ్ 8 సరి చేయాలన్నారు అలాగే గ్రామంలో ఎవరైనా మరణించిన పెళ్లి చేసుకుని వేరే ఊరికి వెళ్ళిన వారి ఓటును తొలగించాలన్నారు. ప్రతి ఒక్కరు గ్రామంలో నిర్వహించే స్పెషల్ ఓటర్ డే ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జనగామ జిల్లాలో
# స్వర్ణకార షాపులు బంద్ విజయవంతం

**జనగామ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం రాష్ట్ర బంద్ పిలుపు మేరకు భాగంగా జనగామ జిల్లాలోని జనగామ పట్టణంలో అన్ని మండలాల్లో స్వర్ణకార షాపులు బంద్ చేశారు. స్వర్ణకార పొట్టలు



కొడుతున్న రెడీమేడ్ గోల్డ్ కార్పొరేట్ సంస్థలు మండల స్థాయిలో ఉన్న మార్వాడి షాపులను వెంటనే రద్దుచేసి, చేతివృత్తిదారులైన విశ్వకర్మ స్వర్ణకార కుటుంబాలను, కాపాడాలని, జనగామ జిల్లా కలెక్టర్ కు, అన్ని మండలాల్లో మండల స్థాయి సంఘాల నాయకులు వినతి పత్రం సమర్పించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే జనగామ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కి కూడా వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా స్వర్ణకార సంఘం కన్వీనర్ నారోజు రామేశ్వర చారి ఆధ్వర్యంలో పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఆకోజు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పొన్నోజు రతన్ కుమార్, మరోజు ఆనందం చారి, జాజాల వెంకటరత్నం, వలబోజు చక్రపాణి, జక్కోజు శ్రీనివాస్, పానుగంటి మురళి, నారోజు గోపి చిన్నోజు ఆంజనేయులు, చెనోజు నగేష్, ఉప్పులోజు కిరణ్, సిరికొండ లక్ష్మణ్, పానుగంటి వెంకటరమణ, మాచర్ల జగన్ చారి అక్కెనపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి

**జనగామ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** దేవరుప్పుల మండల కేంద్రంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధనకార్యదర్శి సౌడ రమేష్ మాట్లాడుతూ.... బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని ఇందుకోసం



ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.. ఇప్పుడున్న పరిస్థితుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పేరుతో దళిత యువకులను మోసం చేస్తూ నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడం ఎన్నికల్లో ఇచ్చిన హామీ పాలకుర్తి నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వకపోవడం ఇలా అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ప్రజల ఓట్లను దండుకున్న టిఆర్ఎస్ పార్టీని ప్రజలు రాబోయే ఎన్నికల్లో బొంద పెట్టుడు కాయమని, భారతీయ జనతా పార్టీని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా భారీ మెజారిటీతో గెలిపించి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మడికొండ మహేష్ , పాలడుగు ఉప్పలయ్య, స్వామి, వెంకన్న నర్సింహ, భాస్కర్, ఉదయ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ, శిశు సంక్షేమ శాఖ నుండి విడిపోయి
# ప్రత్యేక శాఖగా ఏర్పడిన వికలాంగుల సంక్షేమ శాఖ

**జనగామ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసిన వికలాంగుల సంక్షేమ శాఖను రద్దు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగించాలని ఎన్పిఆర్డీ తోపాటు అనేక సంఘాలు, సంస్థలు చేసిన పోరాట ఫలితంగా వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జనగామ జిల్లా కమిటీ స్వాగతిస్తుందని ఎన్పిఆర్డీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ తెలిపారు. శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ఎన్పిఆర్డీ రఘునాథపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచం వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని సంఘం మండల కన్వీనర్ బలిదే కుమార్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్త్రీ, శిశు మహిళా సంక్షేమ శాఖ నుండి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ పాల్గొని మాట్లాడుతూ.... వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటుకు సహకరించిన వికలాంగ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు, అలాగే వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కే. వాసుదేవరెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వలబోజు



వెంకటేశ్వర్లు, గొడుగు గూనయ్య, ఆమనగంటి అచ్చయ్య, బండి మల్లేశం, సంపత్ బాపిరెడ్డి, ఆమనగంటి అశోక్, మూసిపట్ల శంకరయ్య, ఆమనగంటి అచ్చయ్య, ఆనందు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పడిన తండా
# పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలి

**జనగామ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో నాలుగు సంవత్సరాల క్రితం నూతనంగా ఏర్పడిన తండా గ్రామ పంచాయతీలలో సేవాలాల్ సేన జిల్లా కమిటీ జనగామ ,నర్మెట రఘునాథపల్లి ,తరిగొప్పుల మండలంలోని తండా గ్రామ పంచాయతీల పర్యటించి సమస్యలను పరిశీలించారు. జనగామ మరిగడి పెద్దతండలో పర్యటన ముగించుకొని తండావాసుల సమావేశంలో స్థానిక ప్రజలు సర్పంచులు తమ తండాలో ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ.... తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తుంది అయిన తండాలకు మౌలిక వసతులు కల్పించబడలేదు తండాలు ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పడితే సమస్యలు తొలగిపోయి తండాల అభివృద్ధి జరుగుతాయి అనుకున్న కాని తండాలో ఇంకా వివిధ సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధారాత్ శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు భూక్య రాజు నాయక్, బానోత్ మహేందర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర



రంగయ్య నాయక్, జిల్లా కార్యదర్శి బానోత్ సృజన్ నాయక్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బానోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు బానోత్ విజయ్ బానోత్ ప్రశాంత్ ధరావత్ రవి, బానోత్ రమణ, జాటోత్ నరసింహ పాల్గొన్నారు.

## దొరల తెలంగాణ పోవాలి
# సబ్బండ వర్గాల తెలంగాణ రావాలి

**వీరుడా వందనం**

**శ్రీకాంతాచారి వర్ధంతి**

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 03 (ప్రజామంటలు):** మండల కేంద్రమైన ఇబ్రహీంపట్నంలో తెలంగాణ జనసమితి పార్టీ అద్వర్యంలో మలిదశ ఉద్యమ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలు పార్టీ శ్రేణులు నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి పాల్గొని శ్రీకాంతాచారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ " తెలంగాణ స్వరాష్ట్ర కాంక్ష పై విషం కక్కుతున్న సమైక్య వాదుల కుట్రలను చూసి తట్టుకోలేక అమరుడు శ్రీకాంతాచారి ఆత్మ బలిదానంతో రాష్ట్ర ఆకాంక్షను రగిల్చిన యోధుడు శ్రీకాంతాచారి' అని స్మరించుకున్నారు. అమరుడు శ్రీకాంతాచారి కలగన్న సామాజిక తెలంగాణ కొరకు యువత నడుం బిగించాలని, త్యాగాలు ఒకరివి భోగాలు ఒకరివన్నట్లు ఉందని దొరల పాలనలో సబ్బండ వర్గాలు అవస్థల పాలవుతున్నట్లు ఆయన పేర్కొంటూ సామాజిక తెలంగాణ సాధించి శ్రీకాంతాచారి కలగన్న తెలంగాణ సాధించాలని ఆయన ఆకాంక్షించారు. వర్ధంతి కార్యక్రమంలో తెలంగాణ జనసమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్,పార్టీ మండల అధ్యక్షులు కంతి



రమేష్, పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా నాయకులు తరుణ్, పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి గూడ రాజారెడ్డి, వార్డ్ మెంబర్ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఒద్దే సోమేశ్, రైతు నాయకులు ఏశాల గంగ రెడ్డి, పత్తిరెడ్డి శ్రీనివాస్ కంతి మోషే సంజీవ్, బాస లీడర్ శ్రీను, ఒద్దే రాజేందర్, అల్లాడి మనిదీప్, గంగ ప్రసాద్, గట్టు మల్లయ్య, కంతి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులను
# మోసం చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

**జనగామ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మూడవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు నత్తనడకన నడుస్తున్నాయని వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసి త్వరితగతిన ఇండ్ల నిర్మాణ పనులను పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఎం పార్టీ ఆఫీసులో శనివారం మూడవ విడత ఇందిరమ్మ డబల్ బెడ్రూమ్ ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షులు కళ్యాణం లింగం అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... 2012-13లో జనగామ పట్టణంలో మూడవ విడతలో 1147 మందికి గత ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలిచ్చారని తెలిపారు. ఎనిమిది సంవత్సరాలు గడిచిన ప్రభుత్వం లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణంకై ఎటువంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్, మూడవ విడత ఇండ్ల సాధన నాయకులు. ఎండీ



గౌసియా, కొన్ని శాంత, మారేడు వినోద్, దామెర అబ్రహం లింకన్, ముసిపట్ల జయ, ఎర్ర రజిత, టాక్ ఆనంద్ కౌర్, పి. మల్లమ్మ, కళ్యాణం కళ్యాణ్, భాగ్య, ఎండీ నాజియా, కల్లెపు జ్యోతి, రేణుక, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

**జగిత్యాల జిల్లా కేంద్రంలో 7వ తేదీన ముఖ్యమంత్రి కేసిఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం మరియు భారీ భహిరంగ సభ నేపథ్యంలో సభ విజయవంతం చేయాలని ఎంఎల్ఏ డా. సంజయ్ కుమార్ ఆదేశానుసారం జగిత్యాల 37వ వార్డ్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్.**



# జనగామ ఆర్టీసి చౌరస్తాలో శ్రీకాంత్ చారి వర్ధంతి

**జనగామ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** శ్రీకాంత్ చారి 13వ వర్ధంతి జనగామ ఆర్టీసి చౌరస్తాలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం, స్వర్ణకార సంఘాల ఆధ్వర్యంలో, జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం



అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామేశ్వరాచారి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. తెలంగాణ తొలి అమరుడు రాష్ట్రం కోసం ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంత్ చారి వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మ పర్సన్ పోకల జమున లింగయ్య, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లోజు గిరిబాబు, కోశాకారి కాలూరిమల్లికార్జున్ చారి, మండల అధ్యక్షులు ముమ్మాడి నరసింహ చారి, పులోజు కృష్ణమూర్తి, జనగాం పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఆకోజు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి పున్నోజు రతన్ కుమార్, ఉపాధ్యక్షులు మారోజు ఆనంద్ చారి, జాజాల వెంకటరత్నం, సంఘ సీనియర్ నాయకులు వలబోజు చక్రపాణి, జక్కోజు శ్రీనివాస్, చినొజు అంజనేయులు, చిన్నోజు నాగేష్, నారోజు గోపి, సిరికొండ లక్ష్మణ్, పానుగంటి మురళి, కంచనపల్లి శ్రీను, పానుగంటి వెంకటరమణా మానె కుమార్, విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులు పాల్గొన్నారు.

## కార్పెంటర్స్ అసోసియేషన్
# ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి వర్ధంతి

**జనగామ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి 13వ వర్ధంతి సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షులు దిగోజు



సాంబయ్య చారి మాట్లాడుతూ.... శ్రీకాంత్ చారి ఉద్యమ బలిదానమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి కారణమని, ప్రభుత్వం విశ్వకర్మల త్యాగాలను మరిచిందని, విశ్వకర్మలకు ప్రభుత్వం చేసిందేమి లేదని, ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి విశ్వకర్మలకు వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెండు వేల కోట్ల బడ్జెట్ విడుదల చేయాలని, 55 సంవత్సరాలు దాటిన ప్రతి విశ్వకర్మకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ప్రతి జిల్లా కేంద్రంలో శ్రీకాంతాచారి విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాసోజు నాగరాజు, కోశాధికారి సాతెల్లి రాజు, ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్, సహాయ కార్యదర్శి సుత్తోజు వీరాచారి , మహిళా అధ్యక్షురాలు మద్దోజు గంగాభవాని, జిల్లా యూత్ కార్యదర్శి కాసోజు సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు మాయోజు కృష్ణమాచారి, యూత్ కార్యవర్గ సభ్యులు కాయితోజు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి అరబిందో 150వ జయంతి సైకిల్ యాత్ర

**జనగామ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** మాతృదర్శన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్రోద్యమ నాయకుడు శ్రీ మహర్షి అరబిందో 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా సైకిల్ యాత్ర నిర్వహించారు. సంతాన సెల్వన్, హైదరాబాద్ నగరానికి చెందిన ఐటి ప్రొఫెషనల్ , సైక్లింగ్ సోషలిస్ట్ ముఖ్య అతిధిగా పాల్గొని జెండా ఊపి సైక్లింగ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తాను ఆమ్స్టర్డామ్కు చెందిన సోషల్ ఎంటర్ప్రైజ్ బైక్స్ హైదరాబాద్ సైకిల్ మేయర్గా ఎంపికయ్యానని, విన్నవారికి ఆసక్తి కరంగా ఉంటుందంటూ, హైదరాబాద్ సైకిల్ మేయర్గా, నగరంలో సైకిల్ సంస్కృతిని ప్రోత్సహించడానికి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, ప్రజలతో సహా నగరంలోని వివిధ వాటాదారులను భాగస్వామ్యం చేయడం తన కర్తవ్యంగా



చేసుకున్నానని తెలిపారు. శనివారం ఉదయం 6:00 గంటలకు చంపక్ హిల్స్ లోని న్యూ క్రియేషన్ స్కూలు నుండి "ఏయూదఆర్ఓ యాత్ర - 2022" సైకిల్ యాత్ర సుమారుగా 130 మంది విద్యార్థులతో మొదలై, పెద్దపాడు స్టేజి, ఓబుల్ కేశపురం గ్రామం, పెద్దరాంచెర్ల గ్రామం, పోచన్నపేట గ్రామం, కొలనుపాక మండల కేంద్రం, శ్రీనివాసపురం, సిద్దంకి, పసరమడ్ల గ్రామాల మీదుగా తిరిగి న్యూ క్రియేషన్ స్కూల్ కి సైకిల్ యాత్ర చేరుకుంది. ఈ కార్యక్రమంలో సైక్లెర్ రవి, ట్రస్ట్ మెంబెర్ అరోశ్రీ, హెచ్ ఎం కిరణ్మయి, రన్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు శాడా పోచయ్య, ట్రస్ట్ పి.ఆర్.ఓ. చంద్రశేఖర్, ఉపాధ్యాయ్యులు, విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** పద్మారావునగర్ హమాలిబస్తీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని భవిత ప్రత్యేక అవసరాల గల పిల్లల వనరుల కేంద్రంలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దివ్యాంగులైన పిల్లలను ప్రభుత్వం అన్ని రకాలుగా



ప్రోత్సాహిస్తుందని, తల్లిదండ్రులు ఓపికగా వారి రోజువారి పనులను స్వతంత్రంగా చేసుకునేలా సహకరించాలని పలువురు వక్తులు పేర్కొన్నారు. భవిత కేంద్రం నుంచి వెళ్ళి ఇటీవల పదవ తరగతి పాసైన సాయికిరణ్ అనే స్టూడెంట్ ను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రైజ్ లను అందచేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కే. హేమలత, ట్విన్ సిటీస్ ఎల్.పీ.జీ డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.అశోక్ కుమార్, టీచర్లు సుధా మాదవి, ప్రవీణ్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ మధు, తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com